
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 సంచిక : 80 ది.31-5-2024 విజయవాడ శుక్రవారం పేజీలు : 8 వెల : రూ.3/-


## జూన్ 3 న మంత్రుల ఛాంబర్లు స్వాధీనం చేసుకుంటాం..

- సాధారణ పరిపాలనా శాఖ ఆదేశాలు జారీ



**అమరావతి, మే 30 (వార్తాప్రభ) :** ఏపిలో ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న జరగనుంది. అనంతరం కొత్త ప్రభుత్వం కొలువు తీరనున్నది. ఈ మేరకు మంత్రుల ఛాంబర్ లను, సహాయకులను అప్పగించాలని సాధారణ పరిపాలనా శాఖ ఆదేశాలు జారీ చేసింది. మంత్రుల ఛాంబర్ల నుండి ఎటువంటి ఫైల్స్, ఇతర సామాగ్రి తరలించటం పై నిషేదం విధించినట్లు సాధారణ పరిపాలనా శాఖ అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు..

# ఏపీ రాజధాని ఏది..?
# తేల్చిన ఓటర్లు.. ఇక అక్కడే..!

- ఐదు సంవత్సరాల వివాదం ఐదు రోజుల్లో తెలనుంది..!




ఏపీ ఫలితం ఎన్నో సమస్యలకు పరిష్కారం ఇస్తోంది. ఏపీలో రాజధాని వ్యవహారం దాదాపు అయిదేళ్ల కాలంగా వివాదంగా మారింది. న్యాయస్థానం పరిధిలో ఉంది. విశాఖ పరిపాలనా రాజధాని నినాదంతో వైసీపీ ముందుకు వెళ్లింది. ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీలతో పాటుగా కాంగ్రెస్ సైతం అమరావతికి జై కొట్టింది. కానీ, ఓటర్లు ఏం తీర్పు ఇచ్చారు. ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర..అమరావతి పరిధిలో ఏ పార్టీకి ప్రజలు మొగ్గు చూపారు..ఆ తీర్పే రాజధాని పైన ప్రజాభిప్రాయంగా చర్చ జరుగుతోంది.

–అమరావతి, మే 30 (వార్తాప్రభ) :

**ఏపీ రాజధాని పై క్లారిటీ ..** ఏపీ రాజధానిగా అమరావతి కొనసాగతుందా. జగన్ చెప్పిన విధంగా మూడు రాజధానులే ఏపీ ప్రజలు కోరుకుంటున్నారా. జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాల్లో ఏపీ లో అధికారంతో పాటుగా రాజధాని అంశం పైన స్పష్టత రానుంది. సీఎం జగన్.మళ్లీ గెలుస్తున్నాం.. విశాఖలోనే ప్రమాణం చేస్తా... విశాఖ నుంచే పాలన కొనసాగిస్తా అని ధీమాగా చెప్పుకొచ్చారు. చంద్రబాబు గెలుస్తున్నారు..అమరావతిలో ప్రమాణ స్వీకారం ఉంటుందని టీడీపీ నేతలు చెబుతున్నారు. విశాఖలో జగన్ జూన్ 9న ప్రమాణ స్వీకారం చేస్తారంటూ ముహూర్తం సైతం ప్రకటించారు.

**ప్రజలు తీర్పు ఇచ్చినట్లేనా..** అమరావతిని శాసన రాజధానిగా కొనసాగిస్తూ విశాఖను పరిపాలన రాజధానిగా.. కర్నూలును న్యాయ రాజధానిగా చేస్తామని జగన్ ప్రకటించారు. ప్రస్తుతం ఈ వివాదం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. ప్రతిపక్షాలు అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలంటూ నినదించారు. దీంతో..ఈ సారి ఎన్నికల్లో రాజధాని వ్యవహారం అమరావత్రి వర్సెస్ విశాఖగా మారింది. ఎన్నికల ముందే ఎవరి స్టాండ్ ఏంటో క్లియర్ కట్‌గా ప్రజల ముందు పెట్టారు. దీంతో ఎన్నికల్లో వచ్చే తీర్పు రాజధానిపై రెఫరెండంగా చర్చ జరుగుతోంది. విశాఖ నగరంతో పాటుగా ఉత్తరాంధ్ర..అదే విధంగా అమరావతి పరిధిలోని రెండు జిల్లాల్లో ఏ పార్టీకి ప్రజలు పట్టం కట్టారనే దానికి అనుగుణంగా రాజధాని పైన ప్రజల మూడ్ పై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

**కొత్త ప్రభుత్వం నిర్ణయం ఇక..** ఫలితాల తరువాత కొత్త ప్రభుత్వం రాజధాని పైన కీలక నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి మద్దతిచ్చి గెలిపిస్తే..మూడు రాజధానుల పై జగన్ ముందుకు వెళ్లవచ్చని గతంలో టీడీపీ ముఖ్య నేతలు సవాల్ చేసారు. ఇప్పుడు రాజధాని పైన పార్టీల స్టాండ్ స్పష్టం అయిన తరువాత పోలింగ్ జరిగింది. ఇక...వచ్చే తీర్పుకు అనుగుణంగా సుప్రీంలో కేసు విషయంలో కొత్త ప్రభుత్వం కీలక అడుగులు వేసే అవకాశం కనిపిస్తోంది. అయితే, జగన్ కు పట్టం కడితే కోర్టు తుది తీర్పు వచ్చే వరకూ విశాఖ కేంద్రంగా సీఎం పాలన చేసే అవకాశం ఉంది. కూటమి గెలిస్తే సుప్రీంలో ప్రభుత్వం చేసిన అప్పీల్ పైన నిర్ణయంతో పాటుగా..అమరావతిని కొనసాగించే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. దీంతో..ఎన్నికల ఫలితంతో రాజధాని అంశం తేలే ఛాన్స్ కనిపిస్తోంది.

# పోస్టల్ బ్యాలెట్ పై సీఈవో ఇచ్చిన మెమో వెనక్కి

## పోస్టల్ బ్యాలెట్ అంశంపై హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ

- ఫారం 13ఏపై అటెస్టేషన్ అధికారి సీల్ లేకపోయినా ఫర్వాలేదన్న సీఈవో
- హోదాను చేతిరాతతోనైనా రాసి ఉండాలని గతంలో ఈసీ చెప్పిందన్న వైసీపీ
- హైకోర్టులో వైసీపీ లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ



**వెలగపూడి, మే 30 (వార్తాప్రభ) :** పోస్టల్ బ్యాలెట్ పై అటెస్టేషన్ అధికారి సీల్ లేకపోయినా ఫర్వాలేదంటూ ఏపీ సీఈవో గతంలో ఇచ్చిన మెమోకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఆ పార్టీ ఇవాళ ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం వాదనలు విన్నది. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పోస్టల్ బ్యాలెట్ అంశంలో గతంలో ఏపీ సీఈవో ఇచ్చిన మెమోను వెనక్కి తీసుకున్నట్టు ఈసీ గురువారం విచారణ సందర్భంగా హైకోర్టుకు తెలిపింది. అయితే పోస్టల్ బ్యాలెట్లపై తాజా మార్గదర్శకాలతో ఇవాళ మరో మెమో ఇవ్వడంపైనా వైసీపీ తరపు న్యాయవాదులు అభ్యంతరం చేసినట్టు తెలుస్తోంది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం(13ఏ)పై అటెస్టింగ్ అధికారి సంతకం చేసి స్టాంప్ వేయకపోయినా ఫర్వాలేదని, అయితే తన హోదాను చేతిరాతతో రాయాలని, అలాంటి పోస్టల్ బ్యాలెట్లను ఆమోదించాలని గతేడాది ఈసీ పేర్కొంది. కానీ ఇటీవల ఏపీ సీఈవో జారీ చేసిన మెమోలో పోస్టల్ బ్యాలెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం ఉంటే చాలు. సీల్ లేకపోయినా ఫర్వాలేదు, హోదాను చేతిరాతతో రాయకపోయినా ఫర్వాలేదు అనే విధంగా మార్గదర్శకాలు ఉన్నట్టు తెలుస్తోంది. దాంతో ఈసీ నిబంధనలు ఒకలా ఉంటే, ఏపీ సీఈవో మెమో మరోలా ఉందంటూ వైసీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఇప్పుడీ మెమోను వెనక్కి తీసుకుంటున్నట్టు ఈసీ హైకోర్టుకు తెలిపిన నేపథ్యంలో జూన్ 4న కౌంటింగ్ లో పోస్టల్ బ్యాలెట్లను ఏ విధంగా లెక్కిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# కౌంటింగ్ హాల్లో అలజడి సృష్టిస్తే తక్షణ అరెస్టులే..

- ఫలితాల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించొద్దు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా





**మచిలీపట్నం,మే 30 (వార్తాప్రభ) :** ఓట్ల లెక్కింపు సమయంలో ఎవరైనా కౌంటింగ్ కేంద్రంలో అలజడి సృష్టిస్తే తక్షణమే వారిని అరెస్టు చేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా హెచ్చరించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రం భద్రతను పరిశీలించామని మీనా తెలిపారు. ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సీఆర్‌పీఎఫ్ దళాలు భద్రతను పర్యవేక్షిస్తుంటాయని చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత జిల్లాలోని కొన్ని గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఉంటుందన్నారు. ఫలితాల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు.

**సజ్జల వ్యాఖ్యలను తిప్పికొట్టిన మీనా :** రామకృష్ణారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యాఖ్యలపై సీఈవో ముఖేష్ కుమార్ మీనా తీవ్రంగా స్పందించారు. గురువారం మచిలీపట్నంలోని కౌంటింగ్ కేంద్రంలో ఒప్పందం ఖరారైంది. ఈ సందర్భంగా సీఈవో ఎంకే మీనా మీడియాతో మాట్లాడారు. ఓట్ల లెక్కింపు రోజు వేదిక వద్ద ఎవరైనా హింసకు పాల్పడితే వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాలకు అంతరాయం కలిగించే అభ్యర్థులను, ఏజెంట్లను వెంటనే తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. కౌంటింగ్ ప్రాంతాల చుట్టూ ఊరేగింపులు నిర్వహించరాదని నిర్ణయించారు. పగటిపూట దుకాణాలు కూడా పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. సీఈవో ఎంకే మీనా మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం మూడంచెల వ్యవస్థను ప్రవేశపెడతామన్నారు. పోస్టల్ ఓట్ల చెల్లుబాటుపై సందేహాలను సీఈవో ముఖేష్ కుమార్ మీనా పునరుద్ఘాటించారు. పోస్టల్ ఓట్ల విషయంలో ఇప్పటికే వివరణ ఇచ్చామని తెలిపారు. సీఈవో కార్యాలయం, ఎన్నికల సంఘం వేర్వేరు కాదని స్పష్టం చేశారు. అయితే ఒక పార్టీకి అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కానీ సీఈవో ప్రసంగం సందర్భంగా పోస్టల్ ఓట్ల లెక్కింపుకు సంబంధించిన సందేహాలకు కేంద్ర ఎన్నికల సంఘం సమాధానం సమర్పించింది. అధికారి సంతకం చేస్తే సరిపోతుందని స్పష్టం చేస్తూ సీఈవో మెమోను ఈసీ సమర్థించింది. పోస్టల్ బ్యాలెట్ పేపర్‌పై సంతకం మాత్రమే ఉన్నప్పటికీ, సీల్ లేదా హోదా లేకపోయినా, బ్యాలెట్ పేపర్‌ను కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి ధృవీకరించవచ్చని సీఈఓ ఎంకే మీనా తెలిపారు

# విత్తనాల కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ కేసులు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**హైదరాబాద్,మే 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్ లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2 వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జీఏడీ, వ్యవసాయ శాఖల కార్యదర్శి రఘునందన్ రావు కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సి.ఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తం లో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాల పంపిణీ లో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణా లో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని అన్నారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. దీనితోపాటు, గోదాములు, విత్తన విక్రయ కేంద్రాలవద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతీ రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనికీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని అన్నారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. ఇతర రాష్ట్రాలనుండి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలని సి.ఎస్ అన్నారు.

**జూన్ 2 న జిల్లా కలెక్టర్లచే పతాకావిష్కరణ :** తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండవ తేదీన, రాష్ట్ర అవతరణకై అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం, జిల్లా కలెక్టర్లు జాతీయ పతాకావిష్కరణ గావించాలని సి.ఎస్ శాంతి కుమారి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను, ఇతర ప్రముఖులను, జిల్లా అధికారులను ఆహ్వానించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమంలో అమర వీరులైన వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్లు తెలిపారు.

# లోక్‌సభ ఎన్నికలు 2024: లోక్‌సభ తుది దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం..




**న్యూఢిల్లీ,మే 30 (వార్తాప్రభ) :** లోక్‌సభ ఎన్నికలు–2024 చివరిదైనా ఏడవ దశ పోలింగ్‌కు ప్రచారం ముగిసింది. సాయంత్రం 6 గంటలకు ప్రచారం పరిసమాప్తమైంది. 8 రాష్ట్రాల్లో మైకులు మూగబోయాయి. 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్ సభ నియోజకవర్గాలతో పాటు, ఒడిశాలోని 42 అసెంబ్లీ స్థానాలకు జూన్ 1న (శనివారం) పోలింగ్ జరగనుంది. 57 లోక్ సభ స్థానాలకుగానూ మొత్తం 904 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎంపీ స్థానాల విషయానికి వస్తే బీహార్ –8, చండీఘడ్ –1, హిమాచల్ ప్రదేశ్ –4, జార?ండ్ –3, ఒడిశా –6, పంజాబ్ –13, ఉత్తరప్రదేశ్ –13, పశ్చిమ బెంగాల్–9 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 7వ దశలో పోటీ చేస్తున్న ప్రముఖ అభ్యర్థుల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీ, పాట్నా సాహెబ్ నుంచి కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బారాముల్లా నుంచి ఒమర్ అబ్దుల్లా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బాలీవుడ్ నటి కంగనా రనౌత్, గోరఖ్‌పూర్ నుంచి భోజ్ పూర్ నటుడు రవి కిషన్, డైమండ్ హార్బర్ నుంచి మమత బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, హిమాచల్ ప్రదేశ్ అమీర్పూర్ నుంచి కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, పాటలీపుత్ర లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మీసా భారతి, బటిండా నుంచి హర్ సీమ్రత్ కౌర్ బాధల్, జలంధర్ నుంచి పంజాబ్ కాంగ్రెస్ మాజీ సీఎం చరణ్ జిత్ సింగ్ చన్నీ ఎన్నికల బరిలో నిలబడ్డారు. అభ్యర్థుల సంఖ్య విషయానికి వస్తే బీహార్‌లో ఎనిమిది లోక్‌సభ స్థానాలకు 134 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. చండీగఢ్‌లో 1 స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 4 లోక్‌సభ స్థానాలకు 37 మంది, జార?ండ్‌లో 3 లోక్‌సభ స్థానాల్లో 52 మంది, ఒడిశాలో 6 లోక్‌సభ స్థానాలకు 66 మంది చొప్పున పోటీ పడుతున్నారు. ఇక పంజాబ్‌లో 13 ఎంపీ స్థానాలకు 328 మంది, ఉత్తర ప్రదేశ్‌లోని 13 లోక్‌సభ స్థానాల్లో 144 మంది బరిలో నిలిచారు. వెస్ట్ బెంగాల్ 9 స్థానాలకుగానూ 124 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

# ఏపీ ఎన్నికల తొలి ఫలితం పామర్రు నుంచే..?



**అమరావతి, మే 30 (వార్తాప్రభ) :** ఏపీ ఎన్నికల ఫలితం పై ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రధాన పార్టీలు గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఎవరికి వారు పైకి గెలుపు పైన ధీమాగా ఉన్నా.. లోలోపల మాత్రం టెన్షన్ పడుతున్నాయి. ఇదే సమయంలో కౌంటింగ్ కోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్..ఆ తరువాత ఈవీఎం కౌంటింగక్ జరగనుంది. పలు నియోజకవర్గాల్లో హోరా హోరీగా కౌంటింగ్ ఫలితాలు వెల్లడయ్యే అవకాశం కనిపిస్తోంది. కౌంటింగ్ పై ఉత్కంఠ ఇక..కౌంటింగ్ కు సంబంధించి పలు ఆసక్తి కర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. జూన్4వ తేదీ ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మొదటి అరగంట పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత ఈవీఎంలలో పోలైన ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. గ్రామాలవారీ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నియోజకవర్గంలోని వరుస క్రమంలో బూత్‌లవారీ ఓట్లను లెక్కిస్తారు. నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల సంఖ్యను ఆధారంగా ఓట్ల లెక్కింపు కోసం నిర్ణి సంఖ్యలో టేబుళ్లను ఏర్పాటు చేస్తారు. ఎక్కువ టేబుల్స్ ఏర్పాటుచేసిన చోట ఫలితం త్వరగా వెల్లడవుతుంది. . హోరా హోరీగా ఒక్కో నియోజకవర్గానికి 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తారు. ఎక్కడైనా కౌంటింగ్ హాల్ చిన్నదిగా ఉంటే అక్కడ 10 టేబుళ్ల వరకు ఏర్పాటు చేస్తారు. ఇలాంటి చోట ఫలితం రావడానికి సాయంత్రం అవుతుంది. ఒక్కో రౌండ్‌లో 14 ఈవీఎంలలో పోలైన ఓట్లను లెక్కిస్తారు. ఇలా నియోజకవర్గంలోని బూత్‌ల సంఖ్య ఆధారంగా రౌండ్లవారీ కౌంటింగ్ జరుగుతుంది. ఏదైనా నియోజకవర్గంలో 140 బూత్‌లు ఉంటే ఒక్కో రౌండ్‌లో 14 ఈవీఎంలను లెక్కిస్తే 10 రౌండ్లు కౌటింగ్ జరుగుతుంది. ఎన్ని రౌండ్లు అనేవి నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది.. తొలి ఫలితం ఈ లెక్క ప్రకారం ఉమ్మడి కృష్ణాజిల్లాలో తొలి ఫలితం నందిగామ, పామర్రు నుంచి వచ్చే అవకాశం ఉంది. కౌంటింగ్ ప్రారంభమైన 4 గంటల్లోనే వచ్చే అవకాశం ఉంది. తక్కువసంఖ్యలో అభ్యర్థులు పోటీచేస్తున్న నియోజకవర్గాల్లో ఫలితం త్వరగా వెలువడతాయి. నందిగామ నియోజకవర్గంలో 11మంది అభ్యర్థులు మాత్రమే పోటీలో ఉండటంతో ఇక్కడి ఫలితం త్వరగా వచ్చే అవకాశం ఉంది. పామర్రులో 8 మంది అభ్యర్థులు మాత్రమే పోటీలో ఉండటంతో ఈ నియోజకవర్గం ఫలితం మధ్యాహ్నం 12 గంటలలోపు వెల్లడయ్యే ఛాన్స్ ఉంది. విజయవాడ తూర్పు ఫలితం చివరగా వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఏపీ ఈసెట్ ఫలితాలు విడుదల.. బాలికలదే పైచేయి

**విజయవాడ, మే 30 (వార్తాప్రభ) :** ఏపీ ఈసెట్ 2024 రిజలట్స్: ఏపీ ఈసెట్ 2024 ఫలితాలు రిలీజ్ అయ్యాయి. అనంతపురం– జేఎన్‌టీయూలో ఈ సెట్ ఛైర్మన్ శ్రీనివాసరావు, కన్వీనర్ భానుమూర్తి, అధికారులు కలిసి ఈ ఫలితాలను విడుదల చేశారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి మే 8వ తేదీన నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 36, 369 మంది విద్యార్థులు హాజరయ్యారు. అయితే, ఫలితాల్లో 90. 41 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో బాలురు 89. 35 శాతం కాగా, బాలికలు 93. 34 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. కాగా, అభ్యర్థులు ఎివేం.ఖజూంఎష్ట్రవ.ఖజూ.స్త్రశీజ. వెబ్‌సైట్ లో మీ రిజిస్ట్రేషన్ నంబర్, హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి ఏపీ ఈసెట్ ఫలితాలను చూసుకోవచ్చు. ఇక, అభ్యర్థులు ఈసెట్ ఫలితాన్ని ర్యాంక్ కార్డ్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. అర్హత పొందిన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొన్నాల్సి ఉంది. ఏపీ ఈసెట్ ఫలితాలను అధికారులు ఉదయం 11 గంటల తర్వాత విడుదల చేశారు.

# ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల..

**విజయవాడ, మే 30 (వార్తాప్రభ) :** ఏపీ ఐసెట్–2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 6న ఏపీలో 111, తెలంగాణలో 2 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మొత్తంగా 48,828 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 44,446 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ ఫలితాలను అనంతపురంలోని ఎస్కేయూలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి విడుదల చేశారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి తమ ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సారి ఏపీ ఐసెట్–2024 పరీక్షను అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నిర్వహించింది. ఈ ఏపీ ఐసెట్–2024 ద్వారా 2024–25 విద్యా సంవత్సరానికి ఏపీ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో ఫుల్ టైం ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## వార్తాప్రభ - పంచాంగం

**శుక్రవారము, మే 31, 2024**



**రాహుకాలం** - 10:36 నుండి 12:14 వరకు

**యమగండం** - 15:30 నుండి 17:09 వరకు

**అమృత ఘడియలు** - 21:16 నుండి 22:47 వరకు

**దుర్ముహూర్తం** - 08:07 నుండి 08:59 వరకు

**తిథి** - అష్టమి 09:39 వరకు

**నక్షత్రం** - శతభిషం 06:13 వరకు, పూర్వాభాద్ర 04:47 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు ద్వాదశ రాశులపై ధనిష్ఠ, శతభిషా నక్షత్రాల ప్రభావం ఉంటుంది. ఈ సందర్భంగా మేషం నుంచి మీన రాశుల వారికి ఏ మేరకు అదృష్టం రానుంది. 12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ఖరీదైన రోజు అవుతుంది. మీ ఖర్చుల పెరుగుదల గురించి మీరు ఆందోళన చెందుతారు. మీరు కోరుకోకపోయినా బలవంతంగా భరించవలసి ఉంటుంది. మీ వ్యాపార ప్రణాళికలు కొన్ని ఊపందుకుంటాయి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో కీర్తి, గౌరవం పెరుగుతాయి. మీరు కొన్ని విజయాలతో సంతోషంగా ఉంటారు. మీ పాత పొరపాట్లను పునరావృతం చేయొద్దు. లేకుంటే మీరు తరువాత సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**మిధున రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో శుభ ఫలితాలను పొందుతారు. మీ కెరీర్ గురించి చాలా కాలంగా ఆలోచిస్తే, మీరు దానిలో ఒక జంప్ చూస్తారు. మీలో దాగి ఉన్న టాలెంట్ ప్రజల ముందుకు రావచ్చు. వ్యాపారం చేసే వ్యక్తులు చిన్న లాభాలను సంపాదించడానికి పెద్ద లాభాలను ఆర్జించే అవకాశాన్ని కోల్పోకూడదు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిగతా రోజుల కంటే చాలా బాగుంటుంది. మీ తోబుట్టువుల మీద ఆధారపడి డబ్బు సంబంధిత ప్రణాళికలు వేయకండి. మీరు కార్యాలయంలో ఏదైనా పనిలో తొందరపడకుండా ఉండాలి. లేకుంటే మీరు పొరపాటు చేయొచ్చు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంది. మీరు బంధువు బోధనలను అనుసరించడం ద్వారా మంచి పేరు సంపాదిస్తారు. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను అస్సలు విస్మరించొద్దు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ఆస్తిని పెంచుకునే అవకాశం ఉంది. మీ ఆస్తికి సంబంధించిన ఏదైనా విషయం పరిష్కరించబడుతుంది. మీ నాయకత్వ ప్రయత్నాలు మెరుగుపడతాయి. కానీ మీరు ఆరోగ్యం కారణంగా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా కష్టంగా ఉంటుంది. మీరు తొందరపడి ఏ పని చేయకుండా ఉండాలి. ఏ విషయంలోనూ పెద్ద రిస్క్ తీసుకోకండి. లేకుంటే సమస్యలు తలెత్తొచ్చు. సన్నిహితుల మాటలు నమ్మాల్సిందే. మీ దినచర్యను కొనసాగించాలి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా సాధారణంగా ఉంటుంది. సామాజిక రంగాలలో పనిచేసే వ్యక్తులు ఈరోజు ఏదో ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం కారణంగా మీ ఆనందానికి అవధులు ఉండవు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** రాశి వారు ఈరోజు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలను తీసుకోకుండా ఉండాలి. ఉద్యోగులకు ప్రమోషన్ రావడంతో ఆనందంగా ఉంటుంది. మీరు కొన్ని ప్రజా సంబంధాల నుండి కూడా ప్రయోజనం పొందుతారు. వ్యాపారులకు ఈరోజు మంచి ఫలితాలొస్తాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా శక్తివంతంగా ఉంటారు. మీరు ఏదైనా పనిని భాగస్వామ్యంతో చేయడం మంచిది. ఈరోజు కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరగడం వల్ల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. మీరు కొన్ని కొత్త పథకాల ప్రయోజనాలను పొందుతారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. కొన్ని పనుల్లో మీరు పూర్తి విజ్ఞత చూపుతారు. మీ సంపద కూడా పెరుగుతుంది. మీ బంధువుల నుండి పూర్తి మద్దతు పొందుతారు. మీ కుటుంబంలోని సీనియర్ సభ్యులతో కొన్ని చిరస్మరణీయ క్షణాలను పంచుకుంటారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో కళాత్మక రంగానికి సంబంధించిన వ్యక్తులకు చాలా మంచిగా ఉంటుంది. మీ వ్యక్తిగత జీవితంలో కొన్ని ముఖ్యమైన సమాచారాన్ని వినొచ్చు. ఉద్యోగులు కార్యాలయంలో గౌరవాన్ని పొందడం వల్ల ఆనందంగా ఉంటుంది.

# సివిల్స్ 162వ ర్యాంకు సాధించిన జస్వంత్ చంద్రను ఆదర్శంగా తీసుకోవాలి

- ర్యాంక్ సాధించడం వెనుక కుటుంబం ప్రమేయం చాలా ఉంది • జస్వంత్ చంద్ర



**కాకినాడ,మే 30 (వార్తాప్రభ) :** సివిల్స్ విభాగంలో 162వ ర్యాంకు సాధించిన జీను శ్రీ జస్వంత్ చంద్రను యువత ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం నేతలు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో 162వ ర్యాంకు సాధించి ఐపీఎస్ విభాగానికి ఎంపికైన చంద్రను సంఘం నేతలు గురువారం కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జస్వంత్ చంద్రను సమావేశంలో పాల్గొన్న నాయకులకు పరిచయం చేసి ఆయన సాధించిన విజయాన్ని ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు వివరించారు. ఈ సందర్భంగా సంఘ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు హాజరై మాట్లాడుతూ కాపు సామాజిక వర్గీయులు చాలా తక్కువ మందికి ఈ అవకాశాలు వస్తాయని అందువల్ల శ్రీ జస్వంత్ చంద్రను ఆదర్శంగా తీసుకొని యువత విద్యా, ఉద్యోగ రంగంలో ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ గతంలో గ్రూప్ వన్ పరీక్షకు ఎంపికైనప్పుడు జస్వంత్ చంద్రకు సన్మానం చేశామని ఆ సన్మానంతో ఇప్పుడు ఐపీఎస్కు ఎంపికయ్యారని ఐఏఎస్ కూడా అందుకుని మరో సన్మానం అందుకోవాలని కోరారు. ఐపీఎస్కు ఎంపికైన జశ్వంత్ చంద్ర మాట్లాడుతూ తాను ఐపీఎస్ ఎంపికలో తన కుటుంబం పాత్ర మరువలేనిదన్నారు. తన తండ్రి దూరమైనా ఆయన ఆశయం తీర్చానని చెప్పారు. యువతకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం కాపు సద్భావన సంఘమునకు చెందిన నేతలు జశ్వంత్ చంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపు సద్భావన సంఘం నాయకులు బసవా ప్రభాకర రావు, అడపా ప్రకాష్ నాయుడు, పి శేతు మాధవరావు, కనపర్తి నూకరాజు, గొల్లపల్లి లక్ష్మణరావు, అడ్డాల శ్రీలక్ష్మి, అడబాల సత్యనారాయణ , బాజిబోయిన వెంకటేష్, గుర్రాల సుజయ్, బైరెడ్డి రాజు, గుండు శ్రీనివాస్, వాసిరెడ్డి చిట్టిబాబు, చిక్కాల అబ్బు, తుమ్మలపల్లి వాసు, నిరంజన్ నాయుడు, దొడ్డిపట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో అసైన్డ్ ల్యాండ్స్ స్కాంపై విచారణ చేయాలి

- రిటైర్డ్ ఐఏఎస్ పీవీ రమేష్ డిమాండ్



**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** 1953లో ఆంధ్రప్రదేశ్ లో లక్షలాది ఎకరాలను పేదలకు జీవనోపాధి కోసం అసైన్ చేశారని పీవీ రమేష్ తెలిపారు. ఈ భూమి పూర్తిగా వారి జీవనోపాధి కోసమే కానీ అమ్మకానికి కాదన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 2023లో అసైన్డ్ ల్యాండ్స్ చట్టానికి సవరణ చేసిందని తెలిపారు. ఈ చట్టం వల్ల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ ల్యాండ్స్ ను పెద్ద ఎత్తున ధనవంతులు, అధికార బలం ఉన్న వారు లాగేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. ఏపీ ప్రభుత్వం 2023లో తీసుకు వచ్చిన చట్టం భూకబ్జాదారులకు ఓ వరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేల ఎకరాలు చేతులు మారిపోయే ప్రమదం ఉందన్నారు. తక్షణం ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో పాటు అసైన్డ్ ల్యాండ్స్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విచారణ చేయించాలని , వీటి వెనకు ఉన్న స్కాముల్ని బయట పెట్టాలని కోరారు.

# రాష్ట్రం లో పాఠశాల ల అభివృద్ధి కి నిధులు వెంటనే విడుదల చేయాలి...

- డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను ప్రభుత్వానికి విజ్ఞప్తి



**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో జూన్ 12 నుండి నూతన విద్యా సంవత్సరంలో పాఠ శాల లు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా పాఠశాల ల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను గురువారం విజయ వాడ లోని సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయంలో స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు ని కలిసి పాఠశాలలకు సంబంధించిన వివిధ సమస్యలను వివరించి వినతి పత్రాన్ని సమర్పించినారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం కాగానే త్రాగునీరు పారిశుధ్యం ఎలక్ట్రికల్ పనులకు సంబంధించిన మేజర్ మరియు మైనర్ మరమ్మత్తులు ఉంటాయని మరియు గత విద్యా సంవత్సరంలో (2023ు24) కూడా ఎటు వంటి స్కూల్ మెయిన్ టెన్స్ గ్రాంట్స్ విడుదల చేయలేదని దీనివల్ల పాఠశాల ల నిర్వహణ లో ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియ చేసామన్నారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలకు అంద జేసే పాఠ్యపుస్తకాలు' కిట్స్ వగైరా సామాగ్రి నేరుగా ఒకేసారిగా స్కూలు పాయింట్ కు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని విడతలవారీగా పంపడం వల్ల తమకు ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు పెరిగిపోతున్నాయని ఈ అంశముపై దృష్టి సారించాలని కోరామన్నారు. సమగ్ర శిక్ష లో పనిచేసే ఇతర ఉద్యోగుల మాదిరి గా "కే.జీ.బీ.వీ ఉపాధ్యాయులకు" భవిత సెంటర్లలో పనిచేసే.ఐ.ఈ.ఆర్.పి లకు. ది1-5-2024 నుండి రీఎంగేజ్మెంట్ చేయాలని సదరు తేదీ నుండి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని. కోర మన్నారు.ఈ అంశాలపై స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి నట్లు డి.శ్రీను తెలియజేశారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం






**కాకినాడ,మే 30 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులచే పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఉపాధ్యాయురాలు ఎమ్.సత్య బాల విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగినది. మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు వి.శ్రీరామారావు విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పజిల్స్ , మ్యాథ్స్ ఫార్ములాస్, ఆటలు పై శిక్షణ ఇవ్వడం జరిగినది.మ్యాథమెటిక్స్ పజిల్స్ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా నేర్చుకుని వారు కూడా పలు రకాల పజిల్స్ చేసి చూపించడం జరిగినది.విశ్రాంత ఉపాధ్యాయులు బి. సూర్యనారాయణ విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ ,స్టూడెంట్ హ్యాండ్ రైటింగ్ కోర్స్ పై తరగతులు నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో 51 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్చార్జి కె.కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది డి.రవి కుమార్,ఎస్.రాజు, టి.వీర్రాజు, ఏవిఎస్. నాగేంద్ర కుమార్,వి. అరుణ పాల్గొనడం జరిగినది.

# చౌరంపూడిలో 20 ఏళ్ళ తర్వాత పూర్వ విద్యార్థుల కలయిక..



**కృత్తివెన్ను,మే 30 (వార్తాప్రభ) :** దాదాపు 20 ఏళ్ళ క్రితం 2004 - 05 సంవత్సరంలో పది పరీక్షలు పూర్తి చేసుకొని అనంతరం వేర్వేరు గ్రామాల్లో మండలాల్లో జిల్లాలలో రాష్ట్రాలలో వివాహాలు చేసుకొని స్థిరపడ్డ బంటుమిల్లి మండలం చౌరంపూడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికలో పాల్గొని ఆనాటి మధుర స్మృతులు గుర్తు చేసుకొన్నారు. ఈ సందర్భంగా అప్పటి హెడ్ మాస్టర్ రాధా కృష్ణా కుమారికి అధ్యాపకులు రుక్మాంగద రెడ్డి, జల్లా అప్పా రావు, లక్ష్మి నాంచారమ్మా, పద్మావతి, ఝన్సీ రాణి, వల్లబు ఏడుకొండలు, కొల్లాటి రామకృష్ణ, దాసరి నాంచారయ్య తదితరులకు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. కొస మెరుపు ఏంటంటే యిదే స్కూల్ లో విద్యార్థినిగా చదువుకొని, గొప్ప సంకల్పం తో యిదే స్కూల్ లో అధ్యాపకురాలిగా విధులు నిర్వహించిన ఒక టీచర్ ఈ విద్యార్థులకు పాఠాలు చెప్పి ఈ నాటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికకు తన పిల్లల్ని తీసుకువచ్చి ఎంతో సంతోషం తో తన స్కూల్ ను తాను ఆడుకున్న ప్రాంగణం, తాను చదువు చెప్పిన విద్యార్థులను చూపించి హర్షం వ్యక్తం చేశారు.

# చారిత్రాత్మక ఇంజీనియస్ చార్మ్ వరల్డ్ రికార్డు వేదికగా విజయవాడ నగరం...

- విజయవాడ నగరం గుణదల కు చెందిన యేషావా బెత్ హల్లెల్ మినిస్ట్రీస్ లు అరుదైన గౌరవం... • ఒకే సమయంలో మూడు దేశాలకు చెందిన గిటార్, కీబోర్డు 400 మంది కళాకారులతో గంటపాటు ఆధ్యాత్మిక సంగీతం వాయించి అరుదైన రికార్డు సొంతం చేసుకున్న సంస్థకు చెందిన కళాకారులు...







**విజయవాడ తూర్పు,మే 30 (వార్తాప్రభ) :** విజయవాడ గుణదల మెట్రోపోలీటన్ చర్చి నందు హల్లెల్ సంగీత స్కూల్ వారి ఆధ్వర్యంలో ఇంజీనియస్ చార్మ్ వరల్డ్ రికార్డు కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యేషువా బెత్ హల్లెల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ దండింగి ఆగస్టిన్ అధ్యక్షతన నిర్వహించారు. ఇంజీనియస్ చార్మ్ వరల్డ్ రికార్డు మరియు ఇంటర్నేషనల్ అచీవర్స్ రికార్డు లో భాగంగా దాదాపుగా 400 మంది సంగీత కారులతో కీబోర్డ్ మరియు గిటార్ వాయిద్యాలతో దేవుని పాటలు నిరంతరాయంగా దాదాపుగా కొన్ని గంటలపాటు ఆలపించారు ఈ కార్యక్రమం ఇంజీనియస్ చార్మ్ వరల్డ్ రికార్డు చీఫ్ అడ్జుడికేటర్ ఆనంద్ రాజేంద్రన్, మరియు ఫౌండర్ బిందు ప్రియాంకలు స్వయంగా పర్యవేక్షించి ఈ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నారని తెలిపారు. అనంతరం దండింగి ఆగస్టిన్ మాట్లాడుతూ ఈ రికార్డు సొంతం చేసుకున్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ స్కూల్ ఆధ్వర్యంలో సుమారుగా ఇప్పటికీ 5600 మందికి ఉచితంగా తర్ఫీదు ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కుడా స్టార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించమన్నారు. భవిష్యత్తులో దేవుని కృపతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూడా సాధిస్తామని తెలిపారు. ఈ సంగీత కార్యక్రమంలో భాగంగా కొమ్ము బూరలు ఊది ఆయన అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సమాజం శాంతి మరియు ఐక్యతతో ఉండాలనదే తమ లక్ష్యమన్నారు. భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ దేశానికి ఏదో ఒక విధంగా సేవ చేయాలని అకాంక్షిచారు.. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత నెరవేర్చాలని కోరారు. నాకు తెలిసిన సంగీత విద్యను సమాజానికి ఉచితంగా అందిస్తున్నానని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకి లోను కాకుండా సంగీతం లాంటి విద్యను అభ్యసిస్తే సమాజానికి, దేశానికి, కచ్చితంగా ఉపయోగపడతారని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రిన్సిపాల్ హెప్సిబా గ్రేస్ మరియు స్టాఫ్ ఎజ్రా శాస్త్రి, శ్రీకాంత్ దేవ్, శైనీ హావీలా, దుష్యంత్,సునీల్ జాన్ విలియమ్స్ , దెబోరా, చార్లీ , నాన్సీ ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు

# ప్రకాశం జిల్లాలోని10.వ తరగతి యాదవ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు-2024




**గిద్దలూరు,మే 30 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లాలో ఈ సంవత్సరం 10.వ తరగతి పరీక్షలలో 500 మార్కులు దాటిన యాదవ విద్యార్థులకు ప్రతిభా అవార్డులను జై శ్రీ కృష్ణ బీసీ సేవా సమితి, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ద్రావిడ దేశం కృష్ణారావు నాయకత్వంలో ప్రతిభా పురస్కారాలను జూన్ నెల లో ఒంగోలులో మీటింగ్ ఏర్పాటు చేసి సన్మానించనున్నారు. అందువలన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాల నుంచి ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన ముగ్గురు విద్యార్థులకు మరియు ప్రైవేట్ పాఠశాలలో చదివిన ముగ్గురు విద్యార్థుల చొప్పున బహుమతులు అందించనున్నారు. వివరాలను 9912914628 లేదా 98857 78287 సెల్ నెంబర్లకు విద్యార్థి పేరు, సెల్ నెంబర్ , గ్రామం, మండలం, హాల్ టికెట్, మార్క్ లను 3 రోజులల్లో వాట్సాప్ ద్వారా పంపించగలరు. ద్రావిడ దేశం కృష్ణారావు,డా. పెరుగు మురళీకృష్ణ డా, ఉడతా సురేంద్రనాథ్, డా. యన్నాబత్తిన కార్తిక్ ,డా. కాకు శ్రీకాంత్ , అడకా స్వాముల, రవి కిరణ్ యాదవ్ ,దాసరి గురు ప్రసాద్ ,శివరాత్రి శ్రీనివాసరావు, సురేష్ యాదవ్, బట్టు సుబ్బారావు, మొర్రి పిచ్చయ్య ,ప్రెగడ శ్రీనివాస కృష్ణ తదితరులు కమిటీ సభ్యులుగా ఉన్నారు.

# నాకు పోస్టింగ్ ఇవ్వండి : ఏపీ సీఎస్‌ను కోరిన ఏబీ వెంకటేశ్వరరావు



**అమరావతి,మే 30 (వార్తాప్రభ) :** ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని సీనియర్ పోలీసు అధికారి ఏబీ వెంకటేశ్వరరావు గురువారం కలిశారు. క్యాట్ ఉత్తర్వుల ప్రకారం ఏబీ వెంకటేశ్వరరావుకి పోస్టింగ్ ఇచ్చి, జీత భత్యాలను ప్రభుత్వం చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. ఏబీ వెంకటేశ్వరరావు శుక్రవారం పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఆయనకు పోస్టింగ్ ఇవ్వాలని పెద్ద ఎత్తున నెటిజన్లు కూడా డిమాండ్ చేస్తున్నారు. దాంతో హైకోర్టు తీర్పు కాపీని, క్యాట్ ఉత్తర్వులను పరిశీలించి తనకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని ఏబీ వెంకటేశ్వరరావు సీఎస్‌ను కోరారు. తాను ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎస్ జవహర్ రెడ్డి ఏబీ వెంకటేశ్వరరావుకి తెలిపారు. కాగా ఏబీ వెంకటేశ్వరరావుకి గురువారం ఉదయం ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఏబీవీ సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఇటీవల క్యాట్ ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరిస్తూ ప్రభుత్వ అప్పీల్‌ను కొట్టివేసింది.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గా బొడిగె ఆనంద్



**భువనగిరి:మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి )**యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బొడిగె ఆనంద్ గౌడ్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈ సందర్బంగా బొడిగె ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ నన్ను జిల్లా కార్యవర్గ సభ్యులు గా నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి కృతజ్ఞతలు తెలియచేస్తు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి నా వంతు గా కృషి పని చేస్తానని తెలియజేశారు. నాకు సహకరించిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ కి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి కి జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య కి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి కి,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ కి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాచకొండ కృష్ణ కి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ కి మారోజు అనిల్ కుమార్ కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి నాయకులు సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేత వడ్డేపల్లి



**కూకట్ పల్లి, మే30 (వార్తాప్రభ):**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి పుట్టినరోజు సందర్భంగా వివేకానందనగర్ కాలనీలోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సాయి ని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, గోపాల్ రావు, శంకర్ రెడ్డి, పీ.దుర్గాప్రసాద్ రావు,బుల్లెట్ శీను, సాయి, ఫణీంద్ర, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం,కార్మిక హక్కుల కై ఉద్యమిద్దాం

## సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కమిటీ కార్యదర్శి యం మహేష్

**ఇబ్రహీంపట్నం మే 30(వార్తా ప్రభ ప్రతినిధి ):–** 54 వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ హాకర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐక్యత – పోరాటం నినాదం తో 1970 , మే 30 న



ఏర్పడిన సిఐటియు దేశం లో అతిపెద్ద కార్మిక సంఘం గా , కార్మిక హక్కుల పరిరక్షణ కై ఉద్యమించే వేగుచుక్క సిఐటియు, దేశం లో ఏ మూల కార్మికులకు సమస్య ఉన్న ప్రతి కార్మికుడు గుర్తించే సంఘం గా సిఐటియు కార్మికుల హృదయానికి హత్తుకునేలా పోరాడుతుంది.ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కనీస వేతనం అమలు, సమాన పనికి సమాన వేతనం, కార్మికుడికీ శ్రమ కు తగ్గ ఫలితం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించింది. ఆటో , హాకర్స్, బిల్డింగ్, ముఠా, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న సంఘం సిఐటియు. విద్యుత్ ప్రైవేటీకరణ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నికరంగా పోరాడుతున్న సంఘం సిఐటియు. ఆయిల్ మరియు గ్యాస్ కాంట్రాక్టు వర్కర్స్ ను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పోరాడుతుంది. స్కీం వర్కర్స్ సమస్య లపై చాంపియన్ గా సిఐటియు పనిచేస్తుందని తెలిపారు. కొండపల్లి మున్సిపల్ కార్మికులకు 4 నెలలు పెండింగ్ జీతాలు విడుదల చేయాలిలి కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ కీ తక్షణమే 4 నెలలు పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్మికులకు జీతాలు లేకపోవడం తో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమై, కనీసంగా జీవనం సాగించే లేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సిఐటియు సినియర్ నాయకులు కామ్రేడ్ ఎ. విఠల్ రావు, హాకర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి రమణమ్మ యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇబ్రహీంపట్నం హాకర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యులు నవీన్, రామారావు, అంజలి, ప్రభుదాస్ , మల్లేష్, దుర్గా, రత్న మణి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా..! కేసీఆర్, కేటీఆర్ మీ ప్రభుత్వంలో మీరు చేసిన ఘనకార్యాలు గుర్తు తెచ్చుకోండి

## ■ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి,మే 30(వార్తాప్రభ):**కవితమ్మ బతుకమ్మ పాటలు ఏ ఆర్ రెహమాన్ పాడిస్తే అది ఆంధ్రుడు కాదా,చిన్న జీయర్ స్వామి ట్రస్టుకు ఎకరానికి 12 కోట్ల విలువగల భూమిని 16 లక్షలకు కట్టబెట్టినారు ఆయన ఆంధ్ర కాదా..? అని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంచి మాజీ మంత్రి కేటీఆర్ లను ప్రశ్నించారు.. కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్ల విలువ గల కాంట్రాక్టును మేఘ కృష్ణా రెడ్డి కి అప్పగించినారని, వారు ఆంధ్ర ఆయన కాదా అని ప్రశ్నించారు.యాదగిరిగుట్ట డిజైను ఆనంద్ సాయి కి ఇచ్చినారని అప్పుడు మీకు ఆంధ్ర వాళ్ళు గుర్తుకు రాలేదా...? మీరు చేస్తే ఒప్పు ఇతరులు చేసే తప్పు అని ఆయన ధ్వజమెత్తారు. ఇలాంటి చిల్లర ట్రిక్కులు, పాలిటిక్స్ రాజకీయాలు మానుకొని ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు సరైన సమాచారాలను ఇవ్వాలని గుర్తు చేశారు.హీరోయిన్ సమంత కి మన బ్రాండ్ అంబాసిడర్ చేసి, కోట్ల రూపాయలు ఇచ్చినారని, వారు ఆంధ్ర కాదా..? అప్పుడు గుర్తుకురాని ఆంధ్ర ఇప్పుడెందుకు గుర్తుకొస్తుందని ప్రశ్నించారు.శారదా పీఠానికి రెండు కోట్ల విలువ చేసే భూమిని ఒక రూపాయి కట్టబెట్టింది మీరు కదా..? వారు ఆంధ్ర కాదా తెలంగాణలో స్వామీజీలు లేరా?కాంట్రాక్టర్లు లేరా? తెలంగాణ కు చెందిన వారు బ్రాండ్ అంబాసిడర్ గా పనికిరారా..? మరి అప్పుడు ఎందుకు ఆంధ్ర వాళ్ళకి ఇచ్చారని సతీష్ రెడ్డి నిలదీశారు. రాజకీయ డ్రామాలు మానుకోవాలని ఇతువు పలికారు,తెలంగాణకు చెందిన గాయకుడు అందెశ్రీ పాడిన గేయానికి సంగీతం ఆస్కార్ అవార్డు కీరవాణి అందిస్తే తప్పేంది..? గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించకపోవడం మీకు సిగ్గుచేటు. దాన్ని రాష్ట్ర గీతంగా ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గుర్తించి తీసుకోవడం ద్వారా ఆమోదించవలసిన విషయమన్నారు. దానికి గగ్గోలు పెట్టడం మీకు సిగ్గుగా లేదా అన్నారు రాజముద్రలో అమరవీరుల స్తూపం ఉంటే తప్పేంది.. అమరవీరుల త్యాగాల ఫలితం గా రాష్ట్రం వచ్చిందని, మంచిని స్వాగతించాలి కానీ అడ్డగోలుగా నోరు ఉంది కదా అని మాట్లాడవద్దని సరి కాదన్నారు.

# అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండిఏ అధికారుల కొరడా



**శేరిలింగంపల్లి,మే 30 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి లోని మియాపూర్ మదినగూడ దీప్తి శ్రీనగర్ లో సర్వే నం 101 లోని వెలిసిన అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ అధికారులు కొరడాజులిపించారు.అయితే ఇటీవల హెచ్ఎండీఏ,రెవిన్యూ అధికారులు జాయింట్ సర్వేచేసి అక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేశారు. గురువారం మధ్యాహ్నాం హెచ్ఎండీఏ అధికారులు,పోలీసులు అక్కడకు చేరుకుని సర్వే నం 101 వెలిసిన 15 అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ ప్రక్రియ నెల రోజుల పాటు ఉంటుదని 100,101 జంట సర్వే నంబర్లలో గుర్తించిన అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగిస్తామని అధికారులు తెలిపారు. ఈ కూల్చివేతలో ఇన్స్పెక్టర్ తిరుపతి,యస్ ఐ సంతోష్ రెడ్డి,ఎస్టేట్ ఆఫీసర్లు గౌతం,క్రాంతి, రఘు, పోలిసులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా బరిలో కొండ విజయకుమార్



**శేరిలింగంపల్లి,మే 30 (వార్తాప్రభ):**తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బరిలో తెలంగాణ హాకీ అధ్యక్షుడు,చందానగర్ నివాసి కొండ విజయ్ కుమార్ బరిలో నిలిచారు. పత్తే మైదాన్ తెలంగాణ ఓలింపిక్ భవన్ లో ఎన్నికల అధికారికి ఈ మేరకు కొండ విజయ్ కుమార్ నామినేషన్ ను అందచేసారు. జూన్ 9 న తెలంగాణ ఒలింపిక్ భవన్ లో ఎన్నికల జరగనున్నాయి. మాజీ ఎంపి జితేందర్ రెడ్డి అధ్యక్షుడుగా పోటి చేస్తున్న ప్యానల్ నుండి కొండ విజయ్ పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఓలింపిక్ ఆసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా తనకు అవకాశం కలిపిస్తే, తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ తెలిపారు.

# వార్ వన్ సైడ్ అంటే పప్పులో కాలు వేసినట్లే!

## పోస్టల్ బ్యాలెట్ లో ఉద్యోగులతో పాటు వికలాంగులు తదితరులు ఉన్నారు కదా..?



**విస్సన్నపేట మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో ఓటు అనే వజ్రాయుధంతో సరైన ప్రజా నాయకుడిని ఎన్నుకునేందుకు పౌరులకు ఐదు సంవత్సరాలకు మరల అవకాశం వచ్చింది. అయితే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉద్యోగులతో పాటు వయోవృద్ధులు దివ్యాంగులు ఎన్నికల కేంద్రానికి వెళ్లి ఓటు వేయలేని వారు తదితరులకు కూడా ఎన్నికల కమిషన్ ఇంటి వద్దనే ఓటు వేసుకునే సౌకర్యాన్ని పోస్టల్ బ్యాలెట్ ద్వారా కల్పించడం జరిగింది అన్న విషయం సర్వత్రా తెలిసిందే. అత్యవసర సేవలలో పని చేసే 33 విభాగాలకు సంబంధించిన ప్రభుత్వ సేవకులకు ఈ అవకాశాన్ని ఎన్నికల కమిషన్ అందించారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన జర్నలిస్టులతో పాటు పోలీస్ మెట్రో రైల్వే రవాణా సేవలు దూరదర్శన్ ఉద్యోగులు బిఎస్ఎన్ఎల్ విద్యుత్తు శాఖ తదితర అనుబంధ శాఖల ఉద్యోగులు కూడా ఈ సౌకర్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా వినియోగించుకున్నారు. మరియు పోస్టల్ టెలిగ్రామ్ ఆకాశవాణి ఆరోగ్యశాఖ ఫుడ్ కార్పొరేషన్ రాష్ట్ర మిల్క్ యూనియన్ మిల్క్ కోపరేటివ్ సొసైటీలు విమాన యానం ఆర్టిసి ట్రాఫిక్ పోలీస్ అంబులెన్స్ సేవలు షిప్పింగ్ ఫైర్ ఫోర్స్ విపత్తు నిర్వహణ ట్రెజరీ అటవీశాఖ సమాచార పౌర సంబంధాల శాఖ ఎనర్జీ ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా తదితర 33 విభాగాలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని తమ పవిత్రమైన ఓటును వినియోగించుకునేందుకు అవకాశం ఇవ్వడం జరిగింది. వీరిలో ఒకే రాజకీయ పార్టీకి గంపగుత్తగా ఓటు వేశారు అనుకోవడానికి ఏమాత్రం అవకాశం లేదు .దానికి ప్రధాన కారణం కొందరు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు అయితే మరి కొందరు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు మిగిలినవారు వివిధ రకాల పింఛన్లు పొందేవారు ఇప్పటివరకు ఒక వర్గం మీడియా ఎంప్లాయిస్ ఓట్లు మొత్తం ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే అని టామ్ టామ్ చేయడం జరుగుతుంది. గ్లోబల్ ప్రచారం చేస్తూ ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారు అనేది వారికే తెలియాలి. ఈ విషయమై పూర్తి పరిశీలన చేస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించే పోలింగ్ ఆఫీసర్లు మరియు సిబ్బంది పోలింగ్ బూత్ ల వారీగా పూర్తిస్థాయి వికలాంగులు మంచం పై నుండి లేవలేని వైద్యం పొందే వ్యక్తులు వీరితోపాటు అవ్వ తాతలు తదితరుల ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ అధికారులు అందించిన ఆవిరల కృషి అత్యధిక ఓటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా నమోదు కావటానికి ప్రధాన కారణం అని చెప్పవచ్చు. దీనికి తోడు దేశవ్యాప్తంగా ఉన్న షరతులు అనుసరించి ఆంధ్ర రాష్ట్రంలో కూడా అవే షరతులను పాటించాలని లేనిచో న్యాయపోరాటం చేస్తామని పోస్టల్ బ్యాలెట్ ల పరిశీలనలో వైసీపీ పార్టీ చెప్పడం జరుగుతుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే లక్ష్యంతో అడుగులు వెయ్యాలనుకుంటున్న పెద్దలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమకాలికరించడానికి భారత ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ప్రతిపాదన అందరికీ తెలిసిందేనని ఈ ఎన్నికలను నిర్వహించే ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా ఒకే రూల్ ఉంటుందన్న విషయం రాష్ట్రాలలో ఉన్న వారికి వేరొకరు చెప్పవలసిన అవసరం లేదని ఏది ఏమైనా అంతిమ నిర్ణయం ఏమిటి అనేది తెలియవలసి ఉందని రాజకీయ మేధావులు అనుకుంటున్నారు. అందరూ ఒకే గొడుగు కింద ఉద్యోగాలు చేయడం లేదు కాబట్టి మరోవైపు వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు కిడ్నీ బాధితులు పింఛన్ దారులు కూడా ఉండటంతో వార్ వన్ సైడ్ అని చెప్పటం పోస్టల్ బ్యాలెట్ విషయంలో మిలియన్ డాలర్ల ప్రశ్నలే అని చెప్పాలి అని కొందరంటున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గౌరీ నీలకంఠేశ్వర కళ్యాణం

## కన్నుల పండుగగా స్వామి వారి రథోత్సవం



**సిద్దిపేట మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:సిద్దిపేట పట్టణంలోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర ఆలయ 33 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం రోజున గణపతి పూజతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు బుధవారం రోజు గౌరీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవముతో ముగిశాయి. ఈ కళ్యాణ మహోత్సవంలో సద్గురు నీలకంఠ పట్టాచార్య స్వామీజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. నీలకంఠ సమాజ సభ్యులందరూ సమిష్టిగా శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణం జరిపించడం అభినందనీయమని స్వామి నీలకంఠ పట్టాచార్య అన్నారు. శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కళ్యాణం అనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నీలకంఠ సమాజ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం, జ్ఞాపికలు అందించారు. విద్యార్థులు అందరూ బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఎస్ఎస్సి ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి నగదు ప్రోత్సాహం అందిస్తున్న కడవెరుగు నర్సింలు, శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, మధుసూదన్ లను అభినందించారు. అనంతరం శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి విగ్రహాలతో పట్టణంలో రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు, సమాజం అధ్యక్షులు యోగేశ్వర్ నాయకులు సురేష్, లక్ష్మీ రాజ్యం, జనార్ధన్, కడవేర్గు రాజు పలువురు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ



**నారాయణపేట మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీ ఐ టీ యూ ఆవిర్భావం నుండి నేటి వరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతరం సీఐటీయు పోరాటాలు చేస్తుందని, అందుకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు జీ వెంకట్రామిరెడ్డి సీ ఐ టీ యూ జిల్లా కార్యదర్శి బాల్ రాం కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియూ 54 వ ఆవిర్భవ దినోత్సవాన్ని పునస్కరించుకొని గురువారం నాడు జిల్లా కేంద్రంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు బి కాశీనాథ్సిఐటియు జెండాను ఆవిష్కరించారుఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన సీఐటీయూ జిల్లా అధ్య క్షులు జీ.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 1970 సంవత్సరం లో ఐక్యత –పోరాటం నినాదం తో యూనియన్ ఏర్పాటు జరిగినది అనేక పోరాటాలు రూప కల్పన తో కార్మిక వర్గం విజయాలు సాధించిందని అన్నారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యం ప్రయివేట్ చేయటం వలన కార్మిక వర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పరెట్ శక్తుల కొరకు ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లను కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేయటం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వము దెబ్బ తీస్తుందని అన్నారు. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించటం ప్రభుత్వాలు విఫలం అయినాయని అన్నారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేసెందుకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు జెగిరాం హన్మంతు,కోశాధికారి సాయిలు జిల్లా నాయకులు

# వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి )**వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని, జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయిలో 2 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. , విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. వదంతులు నమ్మవద్దు కొంతమంది విత్తన కంపెనీలు, వ్యాపారం నిమిత్తం తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఏ రకమైన పత్తి విత్తనలైన దిగుబడి ఒకే రకంగా ఉంటుంది. సాగు పద్ధతులు భూమి లోపల ఉన్న బలం ఆధారంగా పంట దిగుబడి ఆధారపడి ఉంటుంది. రకాలను బట్టి కాదు. అన్ని రకాల పత్తి విత్తనాలు మంచివే. విత్తనాలు కొన్న వెంటనే ఇంటి లోపల భద్రపరుచుకోవాలి. ఎండవేడికి పెట్టరాదు.నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు ములుగు, ఏటూరు నాగారం, విత్తన ధ్రువీకరణ అధికారి పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి–3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులుహొహొములుగు సహాయ వ్యవసాయ సంచాలకులుహొ శ్రీపాల్ 7288894761, ఏటూరు నాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్ 7288894766, ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించినహొ వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎడిటోరియల్

## గ్రౌండ్ రియాలిటీ లోకి బాబు పవన్ !

పోలింగ్ ముగిసిన తరువాత కూటమి నేతలు విదేశీ ప్రయాణం పెట్టుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు మే 19 నుంచి 28 దాకా అమెరికా టూర్ లో ఉన్నారు అని ప్రచారంలో ఉంది. ఆయన అనేక దేశాలు తిరిగి వచ్చారని వైసీపీ విమర్శలు చేసింది. మొత్తానికి చూస్తే బాబు 29న హైదరాబాద్ లోని తన ఇంటికి చేరుకున్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టూర్ కూడా విదేశాల్లో సాగింది అని అన్నారు. అయితే దాని మీద ఎటువంటి అప్డేట్స్ లేవు. చంద్రబాబు ఈ నెల 30 నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో ఉంటారు. ఆయన మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం లోకి కూడా వెళ్తారు. కౌంటింగ్ అయ్యేంతవరకూ బాబు ఉండవల్లిలోని నివాసం నుంచే పరిశీలన చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.ఇక పవన్ కళ్యాణ్ తో చంద్రబాబు కలసి ఈ నెల 31న ఉండవల్లిలోని తన నివాసంలో పోలింగ్ సరళి మీద పూర్తి స్థాయిలో చర్చిస్తారు అని అంటున్నారు. పోలింగ్ జరిగి 18 రోజులు అప్పటికి అవుతుంది. కాబట్టి గ్రౌండ్ లెవెల్ నుంచి పూర్తి సమాచారం తెప్పించుకున్న ఇరువురు నేతలూ దాని మీదనే లోతైన అధ్యనం చేస్తారు అని అంటున్నారు.టీడీపీ కూటమి గెలిచి తీరుతుందని ఇప్పటికే పార్టీ నేతలకు చెప్పిన చంద్రబాబు జూన్ 4 ఫలితాల వరకూ ఓపికగా ఉండాలని సూచించారు. ఇక జనసేన టీడీపీ కలసి ఫలితాల విషయంలో పూర్తి స్థాయిలో రివ్యూ చేసిన తరువాత కౌంటింగ్ గురించి కూడా చర్చిస్తారు అని అంటున్నారు. ఈ భేటీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కూడా పాలు పంచుకుంటారు అని అంటున్నారు.పోలింగ్ రోజున జనసేన టీడీపీ బీజేపీ పూర్తి కో ఆర్డినేషన్ తో పనిచేసి మంచి ఫలితాలు సాధించాయి. అదే విధంగా కౌంటింగ్ రోజున కూడా ఒక కో ఆర్డినేషన్ తో పనిచేయాలని కూటమి పార్టీలు భావిస్తున్నాయి. ఎక్కడా ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం ఇవ్వకుండా ప్రతీ ఒక్క ఓటుని లెక్కించేలా చూడాలని కూడా ఈ భేటీలో నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.మొత్తం మీద చాలా కాలానికి పవన్ చంద్రబాబు భేటీ కాబోతున్నారు. ఈ భేటీ తరువాత ఇరువురు నేతలూ ఏపీలో టీడీపీ కూటమి ఎన్ని సీట్లు గెలుస్తుంది అన్నది మీడియాకు చెబుతారా అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే గెలుస్తామని మాత్రం చెబుతారని సీట్ల విషయంలో మ్యాటర్ రివీల్ చేయకుండా ఒక వ్యూహం ప్రకారమే ముందుకు సాగుతారని అంటున్నారు.

## జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సి ఎమ్ గా రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు వేయాలి

### వైసీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మే 30న తన పదవీకాలం ఐదేళ్ళ సంపూర్ణంగా పూర్తి చేసుకున్నందుకు వైసీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి, తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఇలాగే ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్నారన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేవుడి దయ, ప్రజలిచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజన వైసీపీ అధికారంలోకి వచ్చిందని, కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసిందన్నారు. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటుకానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ప్రత్యర్థులు ఎంతగా వేధించినా తొణకకుండా, బెణకకుండా ఐదేళ్లు పూర్తి చేసుకుని వైఎస్ జగన్మోహన్ రెడ్డి సగర్వంగా ప్రజల ముందు నిలబడ్డారలర్, అదే వైఎస్ జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తు విజయానికి సంకేతంగా కనిపిస్తుందన్నారు.

## 16న గర్భవతులకు మెగా బేబీ షవర్

### మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ

**తిరుపతి మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: స్థానిక కోరమేనుగుంట లోని ఎం కన్వెన్షన్ నందు మెగా బేబీ షవర్ కార్యక్రమాన్ని జూన్ 16వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు స్థానిక రేణిగుంట రోడ్డు లోని అంకుర ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వినోదాత్మకంగా తలపెట్టిన గర్భవతుల కాన్పు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఈ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ప్రెగ్నెన్సీ తో ఉన్నవారు ఉచిత రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని అలాగే లక్కీ డ్రా ప్రైజు ల ద్వారా మొదటి ప్రైజ్ ఉచిత డెలివరీ, రెండో ప్రైజ్ ఫ్రీ రూము అప్ గ్రేడ్ టు సూట్, థర్డ్ ప్రైజ్ ఫ్రీ రూమ్ అప్గ్రేడ్ బర్తింగ్ ప్యాకేజ్ , స్పాట్లో బుక్ చేసుకున్న వారికి 10,000 రూపాయలని డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గర్భవతులు ఉపయోగించుకోవాలని అలాగే హాజరైన వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.



## కాలనీలు, పేటలు, సందుగొందులు, బజారుల్లో ఎక్కడా ఎవ్వరినీ వదలకుండా.జల్లెడ పడుతున్న పోలీసులు

- విజయవాడ పాత రాజ రాజేశ్వరి పేట లోని సుబ్బరాజు వీధి లో కార్డన్ సెర్చ్
- ఓట్ల కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడొద్దు
- శాంతి భద్రతల సంరక్షణ లో ప్రజలు సహకారం అందించాలి
- స్థానికులకు వెస్ట్ జోన్ ఏ సి పి మురళి కృష్ణా రెడ్డి విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడలో పోలీసులు వాలకం చూస్తుంటే...శ్రీమంతుడు సినిమా లో ఓ సన్నివేశం గుర్తుకొస్తుంది.నన్ను... నిన్ను... నిన్ను....ఎవ్వరినీ వదలను అందరినీ దత్తతకు తీసుకొంటా...అనే హీరో మహేష్ బాబు డైలాగ్స్ గుర్తు చేస్తున్నారు నగర పోలీసులు. విసుగూ విరామం లేకుండా నగరంలో సందు గొందుల్లో జల్లెడ పడుతున్నారు. ఇటీవల పోలీసులు నగరంలో ని అసాంఘిక శక్తులు కార్యకలాపాలు పై నిఘాను పెంచారు. అన్ని పోలీసులు స్టేషన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎక్కువగా వివాదాస్పద ప్రాంతాల్లో వీరు నిఘాను పెంచారనే చెప్పొచ్చు. రానున్న ఎన్నికల ఫలితాలు... తదనంతరం. శాంతి భద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అల్లర్లు నివారించేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నారు.అదే క్రమంలో విజయవాడ నగరం లోని పాత రాజ రాజేశ్వరి పేట లోని సుబ్బరాజు వీధి లో గురువారం ఉదయం 5 గంటల నుంచి పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు.. ఆరు బృందాలుగా విడిపోయి సుబ్బరాజు వీధిలోని అన్ని సబ్ లైన్ లు క్షుణ్ణంగా పరిశీలించారు..ఈ సందర్భంగా వెస్ట్ జోన్ఏసిపి మురళీ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల కౌంటింగ్ కార్యక్రమం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత ఏర్పాటులో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని, స్థానికులు ఆ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో నలుగురు సస్పెక్ట్ షీట్ ఉన్న వాళ్ళను గుర్తించామన్నారు.విజయవాడ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ మరియు సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందనిఅభ్యర్థులపై పందాలు కట్టినా,కౌంటింగ్ రోజు అల్లర్లు సృష్టించినా కఠినమైన చర్యలు ఉంటాయని స్థానికులను హెచ్చరించారు.పోలింగ్ రోజు పోలీసులకు ప్రజలు ఎలా సహకరించారో.. కౌంటింగ్ రోజు కూడా అలాగే సహకరిస్తారని కోరుకుంటున్నా..అన్నారు. ఈ కార్డాన్ అండ్ సెర్చ్ లో బాగంగా రెండు ఆటోలు ,23 ద్విచక్ర వాహనాలు ,ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసామని ఈ సందర్భంగా ఏసిపి మురళీకృష్ణ తెలిపారు.. ఈ నిర్బంధ తనిఖీల్లో టూ టౌన్ సీఐ గణేష్ , వన్ టౌన్ సీఐ దుర్గాశేఖర్ రెడ్డి మరియు ఎస్ ఐ లు రాజ నరేంద్ర, రామాచారి మరియు పిఎస్ కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు..

## కౌంటింగ్ కేంద్రం లో అలజడులు సృష్టిస్తే జైలుకే- ఈసీ



**మచిలీపట్నం మే 30 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఉదయం ఓట్ల లెక్కింపు కేంద్రమైన కృష్ణ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. వారు తొలుత జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి అద్నాన్ నయీమ్ అస్మి, సంయుక్త కలెక్టర్ గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మలతో కలిసి విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ భవనంలోని మచిలీపట్నం, గుడివాడ, పెడన, పామర్రు, అవనిగడ్డ, గన్నవరం, పెనమలూరు శాసనసభ నియోజకవర్గాలు, మచిలీపట్నం పార్లమెంటు అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాళ్ళు, స్ట్రాంగ్ రూములు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు గదులు, అక్కడ ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటుచేసిన టేబుళ్ళు, కుర్చీలు, ఆర్వోలు పరిశీలకుల టేబుళ్ళు, కౌంటింగ్ ఏజెంట్ల పరిశీలన కోసం ఇనుప కడ్డీలతో మెష్ ఏర్పాట్లు కుర్చీలు, ఈటీపీబీఎస్, ఎన్కోర్ కౌంటర్లు, కంపైలేషన్ విభాగాలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల లాగ్ బుక్కులను తనిఖీ చేసి సీఈవో సంతకం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు ఎలా జరుగుతుందో జిల్లా ఎన్నికల అధికారి సీఈఓ కు వివరించారు.కేంద్రంలో నిరంతర విద్యుత్ అంతర్జాలం సరఫరా సజావుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఈవో సూచించారు. అనంతరం సీఈవో అకాడమిక్ భవనం ఎదురుగా నూతన భవనాల్లో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ను పక్కనే స్ట్రాంగ్ రూముల పరిశీలన కోసం సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు పరిశీలించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సీఈఓ వెంట డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం, గుడివాడ, పెడన, పామర్రు, అవనిగడ్డ, పెనమలూరు రిటర్నింగ్ అధికారులు ఎం వాణి, పి పద్మావతి, పి వెంకటరమణ, శ్రీదేవి, జి బాలసుబ్రమణ్యం, డి రాజు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి షాహిద్ బాబు, సర్వే ల్యాండ్ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి తదితర అధికారులు పాల్గొన్నారు.



## హనుమాన్ శోభాయాత్ర కరపత్రాలు ఆవిష్కరణ



**మంగళగిరి, మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెదవడ్లపూడి శ్రీ భగవాన్ సత్య షిరిడి సాయిబాబా మందిరం గోశాలలో గురువారం మంగళగిరిలో జూన్ 1వ తేదీన హనుమజయంతి సందర్భంగా బీజేపీ, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే శ్రీ హనుమాన్ శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ మీడియా ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ పాతూరి నాగభూషణం హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పాతూరి మాట్లాడుతూ బీజేపీ, విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే హనుమాన్ శోభాయాత్రలో ప్రజలందరూ భాగస్వామి కావాలన్నారు. అయోధ్యలో శ్రీరాముని పున ప్రతిష్ట అనంతరం దేశవ్యాప్తంగా ఆంజనేయ స్వామి వారికి బ్రహ్మాండమైన శోభాయాత్ర చేయాలని కంకణం కట్టుకున్నారన్నారు. గత ఏడాది మంగళగిరిలో శోభాయాత్ర బాగా చేశారని, ఈ ఏడాది కూడా విజయవంతంగా చేయాలని కరపత్రాలు ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. సమాజంలో మనిషి మానసిక ప్రశాంతత లేక ధైర్యాన్ని కోల్పోతున్న తరుణంలో ప్రసన్నాంజనేయ స్వామి వారు అందరికీ ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. కురుక్షేత్రంలో అర్జుని జెండాపై కపిరాజుగా ఉన్న హనుమంతుడు ఎన్నికలలో మోడీని గెలిపించడానికి, భారతదేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లడానికి మాకు అండగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ సాధు సంరక్షణ సంఘం అధ్యక్షులు శ్రీ కళ్యానంద స్వామీజీ, రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మ ప్రచారక్, టీడీపీ యి నాయకులు పాతూరి శ్రీనివాసరావు, యేళ్ల ప్రవీణ్, అన్నే శరత్, జిల్లా బీజేపీ ఓబీసీ కార్యదర్శి బుద్ధంటి రవికిరణ్, బీజేపీ నాయకులు కాకుమాను భోగేశ్వరరావు, జవ్వాది అమ్మాయి చౌదరి, వాసం శ్రీనివాసరావు, టంకశాల ఈశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి 1 లక్షా 1 రూపాయి విరాళం అందజేత

**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆలయము నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పథకంనకు ఉంగుటూరు, ఏలూరు జిల్లాకు చెందిన నిడదవోలు శివప్రసాద్ రూ. 1,00,001/-లను దేవస్థానం నందు జరుగు అన్నదానం నిమిత్తం ఎన్ లక్ష్మీ ప్రశాంతి పేరున అన్నదానం జరుపుటకు గాను విరాళముగా ఆలయ అధికారులను కలిసి దేవస్థానంనకు అందజేశారు. ఈ విరాళం అందుకొన్న ఆలయ జూనియర్ అసిస్టెంట్ బలరామ్ దాత కుటుంబంనకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ కమిటీ ఎన్నిక!!!



**మచిలీపట్నం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గురువారం బందరు మండలం పెద్దకరగ్రహారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం లో ఆలయ కమిటీ సెక్రటరీగా పరసా లక్ష్మణుడును ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ సెక్రటరీగా ఐదు సంవత్సరాలు కొనసాగుతారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కమిటీ చైర్మన్ బొర్రా నటేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నిక కాబడిన సెక్రెటరీ కు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ అన్నదాన ట్రస్ట్ కి రూ 1 లక్షా 116 లు విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైఆలయములో ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పథకంనకు శ్రీనివాసనగర్, పోరంకి, విజయవాడకు చెందిన బి.సత్యనారాయణ రూ. 1,00,116/-లను దేవస్థానం నందు జరిగే అన్నదానం కోసం బిట్ర సాంబశివరావు, జయలక్ష్మి పేరున అన్నదానం జరుపుటకు గాను విరాళముగా ఆలయ ఈవో కె ఎస్ రామరావుని కలిసి దేవస్థానంనకు చెక్కును అందజేశారు. దాత కుటుంబంనకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## కలుషిత నీరు తాగి మృత్యువాత పడిన కుటుంభాలకు రూ 25 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి

### స్వచ్ఛమైన (తాగునీరు) మంచినీరు సరఫరా కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన.




**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలనే డిమాండ్ తో గురువారం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.విజయవాడ నగరంలో మరియు 50 డివిజన్లో గత కొంతకాలంగా11ఎమ్ జి డి (తాగునీరు) మంచి నీరు రంగు మారి పసుపు రంగు రావడం వలన ప్రజలు తీవ్ర ఆందోళనలతో అనారోగ్యాలకు గురవుతున్నారు. మురుగు కాలువలో ఉన్న మంచినీటి పైపులు తొలగించి లీకేజ్లు అరికట్టాలని ఆందోళన కారులు డిమాండ్ చేశారు.మేకల వారి వీధి ఆలేటి వారి వీధి కొండ ప్రాంతంలో మంచినీటి కొరత నివారించాలనిమహంతిపురం దాసాంజనేయ వీధి పైప్ లైన్ ఇంటర్ కలెక్షన్ ఏర్పాటు చేయాలనిడివిజన్ ప్రజలకు తగినంత మంచినీరు అందించేందుకు మరొక మంచినీటి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని గత ఏడాది కౌన్సిల్లో ప్రతిపాదన పెట్టడం జరిగిందని బోయ సత్యబాబు తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో ఇటువంటి ముఖ్యమైన అంశాలపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం నేడు ప్రజల యొక్క ఇబ్బందులకు కారణంగా మారుతుంది.ఓట్ల పై ఉన్న శ్రద్ధ ప్రజల ఇబ్బందులపై చూపెట్టని నగర మేయర్, ప్రజా ప్రతినిధులు. ప్రజల పై పన్నుల భారాలు మీద భారాలు వేయడంపై చూపుతున్న శ్రద్ధ స్వచ్ఛమైన మంచినీరు ఇచ్చేందుకు చూపించాలన్నారు. వేసవి ముందస్తు చర్యల్లో భాగంగా ఫిబ్రవరి మార్చి నెలలో చేయవలసిన కొత్త పైప్ లైన్లు,పాడైపోయిన పైప్ లైన్లు బోరింగ్ లు మరమ్మతులు చేయించడంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరి.

**తగినంత ఇంజనీరింగ్ సిబ్బందిని నియమించడంలో ఘోర వైఫల్యం.** కలుషిత నీరు వల్ల మరణించిన కుటుంబాలకు 25 లక్షల చెల్లించాలని ఈ నిరసన ప్రదర్శనలు లో డిమాండ్ చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని అందుకు కారణమైన బాధ్యులపై చర్యలు చేపట్టాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ కార్యదర్శి బి సత్యబాబు, నగర కమిటీ సభ్యులు ఇవి నారాయణ ఎం కొండారెడ్డి, పి రాజు, జి బాల దుర్గారావు, సిహెచ్ దుర్గారావు కే లక్ష్మణ ఏ శ్రీనివాస్ యన్ గురప్ప, ఐద్వా డివిజన్ అధ్యక్షురాలు కే వరలక్ష్మి , బి రమణ,పి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ ప్రాంత పర్యటనకు వచ్చిన జోనల్ కమిషనర్ కి వాటర్ సప్లై డి ఈ ఎఇ లకు కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రజల యొక్క మంచినీటి సమస్యలను తెలియపరచడం జరిగింది. సమస్యల పరిష్కారానికి త్వరగా చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ కార్పొరేటర్ బి సత్య బాబు కి హామీ ఇచ్చారు.లీకేజీల పరిష్కారానికి సిబ్బందిని పంపించి లీకేజ్ నివారణ పనులు చేపట్టడం జరిగింది.



## ఉపాధి హామీ కూలీలకు రెండు పూటలా పని విధానాన్ని రద్దు చేయాలి

### -కార్మిక సంఘం డిమాండ్





**ఉంగుటూరు,మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రెండు పూటలా పని విధానాన్ని రద్దుచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తేలప్రోలు ఆత్కూరు గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని కొన్ని ప్రాంతాలలో రెండు పూటలా చేయిస్తున్నారని ఇది సరి కాదని దీనిని రద్దు చేయాలని అన్నారు. పలుగు, పార సాన పెట్టడానికి తట్ట కొనుగోలు కు, మంచినీళ్ళకు నగదును చెల్లింపులు జరగడం లేదని దానిని వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా వివాహం చేసుకున్న వారికి ప్రత్యేకంగా జాబ్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల కు అనుగుణంగా రోజు కూలీ కనీసంగా రూ 600/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని కల్పించాలని కోరారు, పంట కాలువలో గుర్రపు డెక్క, నాచు తొలగించడం,కచ్చాడ్రెయిన్, జంగిల్ క్లియరెన్స్ లాంటి పనులు గతకాలంలో కల్పించే వారిని అదేవిధంగా ఇప్పుడు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## శ్రీ కనకదుర్గమ్మ గుడిపై దుర్గామల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి )**శ్రీ కనకదుర్గ మల్లీశ్వరస్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఉన్న దక్షిణామూర్తి స్వామి వారికి ఆలయ వైదిక సిబ్బంది శాస్త్రోక్తముగా అభిషేకం, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె ఎస్ రామరావు మరియు భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## ఘర్షణలో గాయపడిన సాయి మల్లు కు ఎమ్మెల్యే పరామర్శ

### పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు మే 30(వార్తా ప్రభ)**ఘర్షణలో గాయపడిన మడిపల్లి గ్రామ నివాసి మహంకాళి సాయి మల్లును, గురువారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఎంపీ ఎన్నికల ప్రచారంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది మడిపల్లి గ్రామంలో తన నివాసానికి చేరుకోగా ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి సాయి మల్లు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంటాకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ వెంకటనారాయణ గౌడ్, ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి, నాయకులు వేల్పుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గాడ్సే దురాగతానికి గాంధీ మహాత్ముని దుర్మరణం భారతజాతి మర్చి పోకుండా గుర్తుచేసే క్రమంలో

# నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ఒక్కరోజు నిరాహారదీక్ష





**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత జాతి కల్లోకూడా ఊహించని ఓ దుర్మార్గపు హత్యాకాండ ఓ మహాత్ముడు దుర్మరణం జరిగిన సంఘటన గుర్తు చేస్తూ...విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం ఊర్మిళ నగర్ లోని గాంధీదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నేటి గాంధీ ఆర్ ఆర్ నాగరాజన్ గురువారం తన గాంధీ ఆశ్రమంలో నిరాహారదీక్ష చేశారు.మంచి ఓటు మనమేద్దాం - అది- నుంచి వ్యక్తికే పేద్దాంవందేమాతరం ఎక్కడికి వెళుతుంది ఈ తరం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన ప్రతినెలా 30 వ తేదీన ఇలా దీక్షలు చేపట్టడం తెలిసిందే.... జనవరి 30-1948 వ తారీఖున మహాత్మా గాంధీ నిఅతిదారుణంగా గాడ్సే హత్య చేసిన రోజు.ఈ తేదీన వివిధ రూపాలలో, కళ్ళకు గంతలతో సత్యాగ్రహ పోరాటం చేస్తున్నారు.ఈ సందర్భంగా.... నేటి గాంధీ విలేకరులతో మాట్లాడుతూ...కమిషన్ ఏజెంట్ గా మారినా ఎన్నికల కమిషన్. ఈ రోజు నేను చేస్తున్న నిరాహార దీక్షకి సంబంధించి రాసిన లేఖ, ఎన్నికల కమిషన్కు అందించిన సమాచారం మధ్యాన్నివెంటనే బ్యాన్ చేయమని, ముందస్తు జాగ్రత్తగా రౌడీషీటర్లని ఆరెస్టు చేయమని నా సలహా పాటించకుంటే శాంతి భద్రతలకి భంగం తప్పదు. ప్రభుత్వ సిబ్బందులు ఎన్నున్న మద్యపాన,మత్తు పానీయాలు నిషేధించకుండా, అది తాగే వారు మీద చర్యలుమీ రక్షణ దళాలు జరిగే ఘోరాతి ఘోరమైన మారణ కాండాన్ని ఆపలేని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఎన్నికల ప్రకటనమూడు రోజులకు ముందు మద్యం నిషేధం అని ప్రకటించింది. మరి మద్యం సేవించేవారి మీద చర్యలని ప్రకటించలేదు. మద్యం తాగడం వల్లే ఇలాంటి గోరమైనఘటనలు. అందులో బలి అయ్యేదే ప్రజలు వాళ్ళ ప్రాణ విలువ గుర్తించాల్సిన పాలకులు, ఎన్నికల కమిషన్ అవసరం కన్నా, వీళ్ళ ప్రమోషన్ కి విలువ ఇస్తున్నారు.అనేది అసలు ఎన్నికల కమిషన్ అంటే ఎన్నికల నిబంధనలు అమలు చేసి యావత్తు భారత దేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులకు గడగడ లాడించిన మాజీ ఎన్నికల కమిషన్ టి ఎన్ శేషన్ గారేగుర్తు వస్తారు." ఇప్పుడు వీళ్ళందరూ కమిషన్ ఏజెంట్లే కదా అంటూ గాంధీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అందుకే సామాజిక ప్రజాస్వామ్య వేదిక ఏర్పరచాలి అని, ప్రజల స్వరం వినిపించాలని, అదే ప్రజాస్వామ్య రక్షణ అని, అందుకై తాను చేపట్టనున్న కఠినమైన ప్రయత్నాలే రేపటి తరాలకిరక్షణ అని, అందుకు నీతి, నిజాయితీకల ప్రతి పౌరుడు,సోషల్ మీడియా సపోర్టు అందించాలని ప్రతికలు ముందు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేట్ పత్రిక వ్యవస్థనశించాలని, అందుకై మనమందరం కృషి చెయ్యాలని ప్రజలకు ఈ నిరాహార దీక్షమూలంగా పిలుపునిస్తున్నాను.రక్షించండి ! రక్షించండి!! ప్రజాస్వామ్యాన్ని రక్షించండి!!!బ్రతుకుదాం! బ్రతికిద్దాం!! బ్రతికించటం కోసం బ్రతుకుదాం!!!బ్రతికితే దేశం కోసం - చస్తే దేశం కోసం అని గాంధీ నినాదాలు చేశారు.

# గేమింగ్ జోన్స్ ఎగ్జిబిషన్లలో పూర్తి భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు
- నాణ్యతా ప్రమాణాలతో మాక్‌డ్రిల్స్ నిర్వహణ
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా పరిధిలో విజయవాడతో పాటు వివిధ ప్రాంతాల్లోని గేమింగ్ జోన్స్, ఎగ్జిబిషన్లు తదితరాలు అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించకుండా నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందేనని.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు హెచ్చరించారు.గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఈ నెల 25న ఓ గేమింగ్ జోన్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో అనేక మంది మరణించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులను సమీక్షించడంతో పాటు గేమింగ్ జోన్స్, ఎగ్జిబిషన్స్, విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు, మల్టీప్లెక్స్‌లు తదితరాల్లో అగ్ని ప్రమాదాలు జరక్కుండా చేసిన ఏర్పాట్లు, జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు, గుర్తించిన అంశాలతో నివేదికల రూపకల్పన, లోపాలు ఏవైనా ఉంటే యుద్ధప్రాతిపదికన సరిదిద్దుకునేలా చర్యలు తీసుకునేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ తదితరాలపై జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి గురువారం క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అగ్నిమాపక, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, మునిసిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భవంతుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే తక్షణ స్పందన ప్రణాళికను అమలుచేయగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కమిటీ జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశనంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టి.. నివేదికలు సమర్పించాలన్నారు. సరైన ప్రణాళిక ప్రకారం అమ్యూజ్‌మెంట్ పార్కులు, గేమింగ్ జోన్స్, ఎగ్జిబిషన్లతో పాటు విద్యా సంస్థలు, ఆసుపత్రులు, థియేటర్లు తదితరాల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. నాణ్యతా ప్రమాణాలతో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. వాణిజ్య భవంతుల్లో అగ్ని ప్రమాదాల భద్రతా పరికరాలను 100 శాతం ఉండేలా చూడటంతో పాటు వాటిని సరిగా వినియోగించడంపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అలారమ్ సిస్టమ్ , పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, సూచికలు, సరైన విధంగా ఎగ్జిట్ ఏర్పాటు తదితర ప్యాసివ్ ఫైర్ ప్రొటెక్షన్ చర్యలపైనా దృష్టిసారించేలా చూడాలన్నారు. ముఖ్యంగా సెంట్రలైజ్డ్ ఏసీ ఉన్న భవంతులపై దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.



# సీఎం జగన్ పాలన ఓ సువర్ణయుగం

- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు
- ప్రజలందరి చల్లని దీవెనలతో దిగ్విజయంగా ఐదేళ్ల పాలన



**విజయవాడ, మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2019-24 మధ్య ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. చారిత్రాత్మక విజయంతో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన ఐదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. 2019లో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓ సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని పాదయాత్రలో కలలుకన్నట్లుగానే.. అధికారంలోకి రాగానే వాటన్నింటి సాకారం దిశగా అడుగులు వేసి విజయం సాధించారన్నారు. 99.4 శాతం హామీలను అమలుపరిచి.. మేనిఫెస్టోకు సరికొత్త అర్థాన్ని ఇచ్చారన్నారు. ఏటా సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేసి మరీ.. చెప్పిన తేదీకే లబ్ధిదారుల ఖాతాలలో నగదును నేరుగా జమ చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలో నేనున్నానంటూ అన్ని వర్గాల ప్రజలకు భరోసాకల్పించారన్నారు. ఇవాళ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కూటమి నేతలంతా కరోనా సమయంలో ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు అక్షరాల రూ.2.73 లక్షల కోట్ల నగదును డీబీటీ ద్వారా పేద, మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. నగదు బదిలీ సహా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంస్కరణలను ఆర్థిక నిపుణులు సైతం కీర్తిస్తున్నారన్నారు. తొలి కేబినెట్ లోనే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ.. అన్నికులాలకు న్యాయం చేశారన్నారు. ఇటువంటి నాయకుడే తమకు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రిగా ఉండాలని పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు సహా అన్ని ఉప ఎన్నికలలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదిస్తూ వచ్చారన్నారు.

**విశ్వసనీయతకు మారుపేరు** చిన్న వయస్సులోనే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణలను చూసి.. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. ప్రజల ఇంటి వద్దకే పాలనను చేరువ చేస్తూ.. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ లోనూ వరుసగా ఐదేళ్లు మన రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని చెప్పుకొచ్చారు. నాడు-నేడు ఒక వినూత్న ఆలోచన అని.. నేడు విద్యాలయాలు, ఆస్పత్రులు సర్వాంగసుందరంగా రూపుదిద్దుకున్నాయంటే.. ఆ ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. గత పాలకులు ఇటువంటి ఆలోచనలు ఎందుకు చేయలేదో ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారత పెద్దపీట వేసి.. సమాజంలో అక్కచెల్లెమ్మలకు ఓ గౌరవాన్ని సీఎం జగన్ తీసుకొచ్చారని మల్లాది విష్ణు అన్నారు. ఐదేళ్లలో డీబీటీ ద్వారా అక్షరాల రూ.1,89,519 కోట్ల లబ్ధి ఆడపడుచులకు చేకూర్చగా.. సెంట్రల్ పరిధిలో రూ.402.46 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు వెల్లడించారు. ఒక్క ఆసరా ద్వారా నియోజకవర్గంలో 3,300 పొదుపు సంఘాల గ్రూపులకు రూ.108 కోట్ల మేలు చేకూర్చినట్లు వివరించారు. ఆరోగ్యశ్రీ సేవలను 1,059 నుంచి 3,257 కి పెంచడంతో పాటు.. ఉచిత వైద్య పరిమితిని రూ. 25 లక్షలకు పెంచి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 17 కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టగా.. బాబు హయాంలో ఒక్క మెడికల్ కాలేజీనైనా ప్రారంభించారా..? సమాధానం చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైద్యశాఖలో 54 వేల పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో కరోనా మరణాలు తక్కువగా ఉండటానికి ముఖ్యకారణం సీఎం జగన్మోహన్ రెడ్డి ముందుచూపు అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక అవ్వాతాతలకు ఏ చిన్న కష్టం తెలియకుండా.. ప్రతినెలా 66 లక్షల మందికి రూ.1958.52 కోట్లను పింఛన్ రూపంలో ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి తీసుకునే ఏ నిర్ణయమైనా.. లక్షలాది మందికి న్యాయం చేకూర్చేలా ఉంటుందని తెలిపారు. రైతులు, కార్మికులు, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి అభ్యున్నతికి అడుగులు వేసినట్లు చెప్పారు. కనుకనే ఈ సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ శాతం పెరిగిందని.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చారని చెప్పుకొచ్చారు. ప్రజలందరి చల్లని దీవెనలతో మరోసారి మన ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని.. అందరం కలిసికట్టుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మరిన్ని అడుగులు ముందుకు వేద్దామని తెలియజేశారు.

# సస్యశ్యామల సమాజాన్ని సాధిద్దాం

- జై భీమ్ క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు
- రావణాబ్రహ్మాజి



**. విన్నన్నపేట మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల ఫలితాలు వెలువడే సమయంలో యువత ప్రతి ఒక్కరూ ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని జై భీమ్ క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు రావణాబ్రహ్మ కొంగర మీడియా సమావేశంలో తెలియజేశారు. ముందు మనం మన కుటుంబం సంతోషంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని వారంతా సంతోషంగా ఉంటేనే మనం బయటకు వచ్చి ఏ పనినైనా విజయవంతంగా నిర్వర్తించగలమని ఎన్నికలు అనేవి ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయని గెలుపు ఓటమిలు అనేవి దైవా దీనంములు అని కొందరు పక్క పార్టీ వారిపైకి మనలను రెచ్చ కొట్టి పంపే వాళ్లు కూడా ఉంటారని ఆ క్షణం నిగ్రహంగా ఉంటే మీ నూరేళ్ల జీవితంలో పాటు మీ కుటుంబం కూడా సంతోషంగా ఉంటుందని ఊరేగింపులు డిజెలు బాణాసంచాలు మద్యం దుకాణాలు ఈసీ ఆదేశాలతో అన్ని మూసివేసారు కాబట్టి సెల్ ఫోను లేదా కుటుంబ సభ్యులతో టీవీ ముందు కౌంటింగ్ ఒక్కరోజు గడిపితే 100 సంవత్సరాల ఆయుష్షును మనం పెంపొందించుకునే వాళ్ళం అవుతామని నేటి యువత రేపటి తమ బంగారు భవిష్యత్తును మీరు కనే కలలు సహకారం చేసుకోవాలనుకుంటే గొడవలకు దూరంగా ఉండాలన్నారు.ఎన్నికల సమయంలో మీ వంతు పాత్ర పోషించడం పూర్తయింది కావున ఫలితాలు మనం నిర్ణయించేవి కావు కాబట్టి కుటుంబ సభ్యులతోనే ఆనందంగా గడపాలని సస్యశ్యామల సమాజ అభివృద్ధి కోరే ఒక తోబుట్టువుగా విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన చెప్పారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం




**పరిగి మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పరిగి మండల కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి గురువారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా విష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత దేశంలో వర్గ రాజకీయ సిద్ధాంత్తాన్ని కాపాడటంలో ఒక చారిత్రిక నేపథ్యంలో సిఐటియు ఏర్పడిందని ఆ నాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నదన్నారు.

## సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీకి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం




**హైదరాబాద్, మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కారణజన్ముడు నందమూరి తారకరామారావు 101వ జయంతిని పురస్కరించుకుని "ఇండియన్ లిటరేచర్ ట్రాన్సలేషన్ ఫౌండేషన్" ఎన్టీఆర్ జాతీయ పురస్కారాలు ప్రదానం చేసింది. హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన వేడుకలో సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ అండ్ రైటర్ ధీరజ అప్పాజీ... ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు. కళారత్న బిక్కి కృష్ణ సారధ్యంలో కన్నుల పండువగా జరిగిన ఈ వేడుకలో ఎన్టీఆర్ తనయుడు, ప్రముఖ ఛాయాగ్రాహకుడు, నిర్మాత నందమూరి మోహన కృష్ణ, ఎన్టీఆర్ మనవరాలు నందమూరి మోహన రూప, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్.ఎల్.సి. టి.డి.జనార్దన్, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ కులపతి, ప్రముఖ భాషావేత్త పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, తెలుగువన్ డాట్ కమ్ అధినేత, నిర్మాత కంఠంనేని రవిశంకర్, ఆదాయపన్ను శాఖ ఛీఫ్ కమీషనర్ (రిటైర్డ్) యం. నరసింహప్ప, ప్రముఖ కవయిత్రి రాజావాసిరెడ్డి మల్లీశ్వరి, దళిత జాగృతి పితామహుడు కుసుమ ధర్మన్న ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ, తెలుగు నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, శతాధిక చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు గిడుగు కాంతికృష్ణ తదితర లబ్ధ ప్రతిష్టులు పాలుపంచుకున్నారు. రెండు దశాబ్దాలుగా సినీ పాత్రికేయుడిగా నిర్విరామంగా పని చేస్తూ గత మూడేళ్ళుగా "ట్రెండ్ సెట్టర్"గా నిలిచిన "స్వాతిముత్యం" డిజిటల్ పేపర్ ను నిరవధికంగా నిర్వహిస్తున్న ధీరజ అప్పాజీ ఇంతకుముందు "గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం, దాసరి ప్రతిభా పురస్కారం, కోడి రామకృష్ణ స్మారక పురస్కారం"తోపాటు 'తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్'చే ఉత్తమ సినీ పాత్రికేయ పురస్కారం" అందుకున్నారు. దాసరి 77వ జయంతి సందర్భంగా మార్చి 5న హైదరాబాద్ శిల్ప కళావేదికలో అత్యంత ఘనంగా నిర్వహించిన "దర్శకరత్న డి.ఎన్.ఆర్. ఫిల్మ్ అవార్డ్స్" కమిటీలో ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, ప్రముఖ ఫిల్మ్ జర్నలిస్ట్ ప్రభులతోపాటు ధీరజ అప్పాజీ కూడా "జ్యూరీ మెంబర్"గా వ్యవహరించారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా సాక్షాత్తు ఎన్టీఆర్ తనయుడు నందమూరి మోహన్ కృష్ణ, మోహన రూప చేతుల మీదుగా, వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో "ఎన్టీఆర్ జాతీయ పురస్కారం" అందుకోవడం చాలా గర్వంగా ఉందన్న అప్పాజీ ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిన కళారత్న బిక్కి కృష్ణగారికి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన



**అమలాపురం మే 30: :(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2022లో భారతదేశంలో 14. లక్షల కొత్త క్యాన్సర్ కేసులు,9 లక్షల మంది క్యాన్సర్ కారణంగా మరణించారని కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డి వి ఎస్ ఎల్ నరసింహం పేర్కొన్నారు.గురువారం స్థానిక ప్రాంతం నందు కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల వైద్య బృందం ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పై జిల్లాలోని వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని రంగరాయ మెడికల్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్లు,నోడల్ అధికారి రుక్మిణి దేవి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించి ముగింపు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసింహ%శీ% మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో 38 లక్షల మంది క్యాన్సర్తో జీవిస్తు న్నారని మన రాష్ట్రంలో, 2022లో 75,536 కొత్త క్యాన్సర్ కేసులు మరియు 40,307 మర ణాలు నమోదయ్యాయని ఈ వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు వైద్య సిబ్బంది సమిష్టిగా శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిం చారు.దేశంలో 75 ఏళ్ల లోపు క్యాన్సర్ వచ్చే ప్రమాదం 10.% ఉందని అదే వయస్సులో క్యాన్సర్ తో మరణించే ప్రమాదం కూడా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ ప్రమాదాలు వరుసగా రొమ్ము, , నోటి,గర్భాశయ క్యాన్సర్లు 34 శాతం వరకు ఉన్నాయన్నారు, నివారించగల క్యాన్సర్లు. ముందస్తుగా వైద్య పరీక్షల ద్వారా గుర్తించి ఈ క్యాన్సర్లకు ఆదిలోనే తగు నివారణ చికిత్సలు వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పెరుగుతున్న క్యాన్సర్ కేసులను ఎదుర్కోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ.కృష్ణబాబు,ఆరోగ్య , కుటుం బ సంక్షేమ శాఖ కమిషనర్ డా.వెంకటేశ్వర్ మార్గదర్శకత్వంలో ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారన్నారు ప్రొఫెసర్ ఎస్.లావణ్య కుమారి మాట్లాడుతూ రొమ్ము,నోటి గర్భాశయ క్యాన్సర్ల కోసం 30 ఏళ్లు, అంత కంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులందరినీ పరీక్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. మరొక ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ కెపాసిటీ బిల్డింగ్లో భాగంగా విశాఖపట్నం లోని హొమిబాబా క్యాన్సర్ ఇన్స్టి ట్యూట్లో అన్ని వైద్య కళాశాలల్లోని ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లోని నిపుణుల కోసం మొదటి స్థాయి సెన్సిటైజేషన్ శిక్షణ పూర్త యిందన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ స్పెషలిస్ట్లకు రెండవ స్థాయి శిక్షణను నిర్వహిస్తు న్నామ న్నారు.. మూడవ స్థాయి శిక్షణలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్ హెచ్ పిలుఎఎన్ ఎంలకు శిక్షణ ఉంటుందన్నారు. హైపర్ టెన్షన్ మధుమేహం కోసం ఎన్సిడి స్క్రీనింగ్ తో పాటు జూలై 2024 నెలలో స్క్రీనింగ్ ప్రారంభంకానుండగా, జూన్ 15 నాటికి అన్ని శిక్షణా సెషన్లు పూర్తవుతాయన్నారు. ప్రొఫెసర్ దేవి మాధవి మాట్లాడుతూ స్క్రీనింగ్ సమయంలో కనుగొన బడిన క్యాన్సర్ కేసులు తదుపరి రోగ నిర్ధారణ చికిత్సల నిర్వహణ కోసం మెడికల్ కాలేజీలకు పంపబడ తాయన్నారు.ఈ కేసులను ఆరోగ్య వ్యవస్థ నిశితంగా పరిశీలిస్తుందన్నారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా సరైన రిఫరల్ సిస్టమ్ను నిర్ధారిస్తూ, డేటాను పర్యవేక్షించడానికి నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సాఫ్ట్వేర్ను అభివృద్ధి చేస్తోందన్నారు.డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ల సహాయంతో సాంకేతిక మార్గదర్శకాలను అందిస్తోందన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.శంకర్రావు ఎన్సీడీ నోడల్ అధికారి జాన్ లెవీ ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిట్ సర్వేలు ఏమి చెప్పబోతున్నాయి ?




**అమరావతి మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వేలు అంటే సర్వేశ్వరుడు చేసినవి కావు. ఎవరికి వారుగా తమ ప్రతిభా పాటవాలు చూపించి సర్వేలు చేసిన వారే. ఇందులో పెయిడ్ సర్వేలు ఉన్నాయని కూడా విమర్శలు ఉన్నాయి. ప్రీ పోల్ సర్వేలు ఒక ఎత్తు అయితే పోస్ట్ పోల్ సర్వేలు మరో ఎత్తు. సోషల్ మీడియా అంతా ఈ తరహా సర్వేలతో నింపేశారు. ఇపుడు అసలైన ఘట్టం ఆరంభం అయింది. అందరూ ఆతృతగా ఎదురు చూసే కీలక సమయం దగ్గరకు వచ్చింది. అదే ఎగ్జిట్ పోల్ సర్వేల రిలీజ్. జూన్ 1న ఆఖరి విడత లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సాయంత్రం ఆరు గంటలతో పూర్తి అవుతాయి. ఆ మరుక్షణం ప్రముఖ మీడియా చానళ్ళలో వరసబెట్టి ఎగ్జిట్ పోల్ సర్వేలు వచ్చేస్తాయి.దేశంలో ఎవరు గెలుస్తారు అన్నది ఒక ఆసక్తి అయితే ఏపీలో ఎవరిది అధికారం అన్నది మరో ఇంట్రెస్టింగ్ ఫ్యాక్టర్. ఎక్కువ మందికి ఏపీ మీదనే దృష్టి ఉంది. జగనా చంద్రబాబా ఎవరిది విజయం జనాల మూడ్ ఏ వైపు ఉంది అన్నది ఎగ్జిట్ పోల్స్ కొంతలో కొంత అయినా విషయం చెబుతాయని అంతా ఎదురుచూస్తున్నారు.జాతీయ స్థాయి నుంచి ప్రాంతీయ స్థాయి వరకూ ప్రముఖ సర్వే సంస్థలు అన్నీ ఎగ్జిట్ పోల్స్ ని చేసి రిపోర్టులను చాలా రోజులుగా దగ్గర ఉంచుకున్నాయి. ఇందులో నుంచి కీలక సమాచారాన్ని వైసీపీ టీడీపీ అధినేతలకు కూడా పంపించారు అని కూడా ప్రచారం సాగుతోంది.ఆ విధంగా కీలక పార్టీలకు ఎగ్జిట్ పోల్స్ లో ఏమి చెబుతారు సర్వేలు ఏ విధంగా వస్తాయన్నది ఈపాటికే తెలిసిపోయిన విషయం అని అంటున్నారు. అంటే జగన్ కి చంద్రబాబుకు జూన్ 1న వచ్చే ఎగ్జిట్ పోల్ సర్వేలలో మ్యాటర్ ఏమిటి అన్నది ఇదమిద్దంగా తెలుసు అని అంటున్నారు.ఇదిలా ఉంటే ఎగ్జిట్ పోల్స్ ని చూసి టెన్షన్ పడవద్దని ఒక పార్టీ తన పార్టీ క్యాడర్ కి దిశా నిర్దేశం చేసినట్లుగా ప్రచారం అయితే సాగుతోంది. ఆ పార్టీ నేతలు డీలా పడకుండా అతి ముఖ్య సందేశం ఈ విధంగా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక పోతే ఎగ్జిట్ పోల్స్ ఏమి చెబుతాయన్న దాని మీద కూడా రకరకాలైన అంచనాలు ప్రచారాలు ఉన్నాయి.ఏపీలో వార్ వన్ సైడ్ అయింది అన్నది ఎగ్జిట్ పోల్స్ లో చెప్పబోతున్నాయట. అందరూ అనుకుంటున్నట్లుగా బొటా బొటీ మెజారిటీ అంటే 90 సీట్లకు అటూ ఇటూగా రావడం జరగదని అంటున్నారు. గెలిచిన పార్టీ ఏదైనా 130కి తక్కువ లేకుండా రావచ్చు అని అంటున్నారు. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ లో అదే ఉంటుందని కూడా చెబుతున్నారు.ఇక ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీకి అలాగే టీడీపీ కూటమికి కూడా అనుకూలంగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు వచ్చాయని అంటున్నారు. అయితే ఎవరికి ఎక్కువ వచ్చాయి అన్నది ఇక్కడ పాయింట్. అంతే కాదు ఎగ్జిట్ పోల్స్ సర్వేలను చేసిన ఆయా సంస్థలకి ఉన్న క్రెడిబిలిటీ కూడా ఇక్కడ మరో పాయింట్.అలాగే వారికి ఉన్న సక్సెస్ ట్రాక్ రికార్డు ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న మీదట జనాలు ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నది జూన్ 1వ తేదీ సాయంత్రం ఆరు దాటిన తరువాత ఒక అంచనాకు అయితే రావచ్చు అని అంటున్నారు. అదే విధంగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు అన్నీ నిజం అవుతాయా అంటే ఎక్కువ శాతం అయినట్లుగా ఇటీవల జరిగిన కర్నాటక తెలంగాణా ఎన్నికలు నిరూపించాయి.కాబట్టి జూన్ 4 కంటే జూన్ 1 మీదనే అందరికీ ఆసక్తి పెరిగిపోతోంది. మరో నలభై ఎనిమిది గంటలలో ఎగ్జిట్ పోల్ సర్వేలు ఏపీలో పార్టీల జాతకాన్ని బట్టబయలు చేయవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఎగ్జిట్ పోల్ సర్వేలు ఎన్ని నిజం అవుతాయో. ఎగ్జాక్ట్ పోల్ రిజల్ట్స్ ని ఎన్ని మ్యాచ్ చేస్తాయో చూడాల్సి ఉంది.

## జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగాలి

- పశ్చిమగోదావరి జిల్లాలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా పర్యటన
- ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిముఖేష్ కుమార్ మీనా పూర్తిస్థాయిలో సంతృప్తి
- భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, విష్ణు కాలేజీల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన ముఖేష్ కుమార్ మీనా
- ఓట్ల లెక్కింపు చేపట్టిన చర్యలను వివరించిన పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- భద్రతా ఏర్పాట్లను వివరించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల





**భీమవరం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం విచ్చేసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల, జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, భీమవరం ఆర్వో కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం ఆర్వో కె.చెన్నయ్య, ఆచంట ఆర్వో వి. స్వామి నాయుడు, పాలకొల్లు ఆర్ఓ బి.శివనారాయణ రెడ్డి, నరసాపురం ఆర్ఓ యం. అచ్యుత అంబరీష్, తణుకు ఆర్ఓ బి.వెంకటరమణ, తదితరులతో కలిసి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, విష్ణు కళాశాలల్లో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు ఇప్పటికే చేసిన, చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద చేసిన మూడంచెల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. చివరిగా మీడియా సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను కలెక్టర్ సుమిత్ కుమార్ వివరించారు. సుమారు వెయ్యి మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులతో పాటు దాదాపు 400 మంది ఇతర సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియ అనుబంధ విధుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా మధ్య ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడి ప్రణాళిక, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు, మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల్లోని ఓట్లను లెక్కించే ప్రక్రియలో భాగస్వాములుకానున్న కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులకు నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు, సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకున్న చర్యలు, కట్టుదిట్టమైన భద్రత, బందోబస్తుకు చేసిన ఏర్పాట్లను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అజిత వేజెండ్ల వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పలు సూచనలు చేస్తూ సమిష్టి కృషితో పశ్చిమగోదావరి జిల్లాలో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో కీలకమైన కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని ఆదేశించారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాలని చెప్పారు. సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత కొనసాగించాలన్నారు. ఎక్కడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు. అధికారులు, సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు తదితరులకు చేయాల్సిన ఏర్పాట్లతో పాటు అత్యంత కీలకమైన భద్రతా ఏర్పాట్లపై మార్గనిర్దేశం చేశారు. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు, జాప్యం లేకుండా ఫలితాల వెల్లడికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తొలుత రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు పశ్చిమగోదావరి జిల్లా సరిహద్దు లోసరి వద్ద జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పుష్ప గుచ్చాన్ని అందజేసే సాధనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, అదనపు ఎస్పి వి.భీమారావు, సెబ్ అదనపు ఎస్పీ ఎ.టి.వి.రవికుమార్, డిఎస్పి లు, రెవెన్యూ, పోలీస్ అధికారులు, తదితరులున్నారు.

## బిసిజి టీకాల కార్యక్రమంను తనిఖీ చేసిన డా. నివేదిత



**పరిగి మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ సత్య సాయి జిల్లా పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వయోజనులకు క్షయవ్యాధి నివారణకు వేస్తున్న బిసిజి టీకాల కార్యక్రమాన్ని జిల్లా బాలస్వాస్త్య కార్యక్రమాల పర్యవేక్షణ అధికారి డా. నివేదిత గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాలలో వయోజనులకు బిసిజి టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పాల్గొన్నారు.

## జంతువుల అక్రమ రవాణా నియంత్రపై రాష్ట్ర,జిల్లా స్థాయిలో నోడలు అధికారుల నియామకం

**అమరావతి,మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జూన్ నెలలో రానున్నపవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా జంతువుల అక్రమ రవాణా మరియు జంతు వధ నియంత్రణకు రాష్ట్ర,జిల్లా స్థాయిలో నోడలు అధికారులను నియమిస్తూ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీశ్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.అక్రమ జంతు రవాణా మరియు జంతువధల నియంత్రణ పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో డిజిపి కార్యాలయంలో యం.రవీంద్రనాధ్ బాబు అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్(శాంతి భద్రతలు)నోడలు అధికారిగా నియమించారు.అలాగే జిల్లా స్థాయి నోడలు అధికారులుగా అదనపు ఎస్పి లేదా డిఎస్పి స్థాయిలో నోడలు అధికారులను నియమించడం జరిగింది.ఈనోడలు అధికారులు జంతువుల అక్రమ రవాణా మరియు అక్రమ జంతువధలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి ఎక్కడైనా అక్రమ జంతు రవాణా లేదా వధలు జరుగుతుంటే తక్షణ చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశాల్లో స్పష్టం చేశారు.జంతువుల అక్రమ రవాణా మరియు అక్రమ జంతువధల నియంత్రకు సంబంధించి జిల్లాల్లో ఆయా శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిజిపి హరీశ్ కుమార్ గుప్త జిల్లా పోలీస్ సూపరింటిండెంట్లను ఆదేశించారు.అదే విధంగా వివిధ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని కబేళాలపై కూడా జంతు అక్రమ రవాణా మరియు జంతువధలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచాలని డిజిపి నోడలు అధికారులను ఆదేశించారు.అంతేగాక ఎక్కడైనా అక్రమ జంతు రవాణా మరియు జంతు వధ సంఘటనలు జరిగే వారికి జంతుహింస నివారణ చట్టాల కింద విధించే శిక్షలు ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని డిజిపి స్పష్టం చేశారు.రానున్న బక్రీద్ పర్వదినం సందర్భంగా జంతువుల అక్రమ రవాణా,జంతు వధలను నియంత్రించాలని జంతు సంరక్షణ సంస్థ కార్యదర్శి ఎస్.గోపాల రావు రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజన వాద్యాన్ని దాఖలు చేసిన నేపధ్యంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం జంతువుల అక్రమ రవాణా మరియు అక్రమ జంతువధల నియంత్రణకు చెక్ పోస్టులు వంటివి ఏర్పాటు ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని యానిమల్ వెల్ఫేర్ బోర్డుకు పలు మార్గదర్శక ఆదేశాలను జారీ చేసిన నేపధ్యంలో పోలీస్ శాఖ తరపున రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయిల్లో నోడలు అధికారులను నియమించినట్టు డిజిపి హరీశ్ కుమార్ గుప్తా తెలియజేశారు.

## డిఈఈ సెట్2024 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల



**విజయవాడ, మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించిన డిఈఈ సెట్2024 ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఈఈ సెట్2024 కన్వీనర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మేరీ చంద్రిక పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వారి కార్యాలయంలో డిఈఈ సెట్2024 ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షకు 4949మంది అభ్యర్థులు హాజరు కాగా3191 మంది అభ్యర్థులుహూ ఉత్తీర్ణులయ్యారు. మ్యాథమెటిక్స్ విభాగంలో విజయనగరం జిల్లాకు చెందిన అభ్యర్థి బులుసు గ్రీష్మిత ( హాల్ టికెట్ నెంబర్ 24057013), ఫిజికల్ సైన్స్ విభాగంలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అభ్యర్థి కేసన మీనాక్షి (హాల్ టికెట్ నెంబర్ 24057063), బయలాజికల్ సైన్స్ విభాగంలో కడప జిల్లాకు చెందిన అభ్యర్థి షేక్ రుక్సాన (హాల్ టికెట్ నెంబర్24059914), సాంఘిక శాస్త్ర విభాగంలో చిత్తూరు జిల్లాకు చెందిన అభ్యర్థి గుత్తా సునీల్ కుమార్, (హాల్ టికెట్ నెంబర్24057923) మొదటి ర్యాంకు సాధించారు. జూన్ 6 నుండి 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలని, జూన్ 20 వ తేదీ నుండి కోర్సు ప్రారంభమవుతుందని తెలిపారు.

## ఆందోళనలను ప్రేరేపించేలా సజ్జల వ్యాఖ్యలు

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



**మంగళగిరి మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఏపీ ఎన్నికల కౌంటింగ్ రోజున ఆందోళనలను ప్రేరేపించేలా ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. వైసీపీ ఏజెంట్ల సమావేశంలోఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి కౌంటింగ్ ప్రక్రియకు భంగం కలిగించేలా సజ్జల మాట్లాడారని మండిపడ్డారు. గురువారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో దేవినేని ఉమా మీడియాతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డిపై వెంటనే క్రిమినల్, బెదిరింపు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల చట్టాలను ధిక్కరించేలా కౌంటింగ్ ఏజెంట్లను ప్రేరేపించడం ద్వారా మోడల్ ప్రవర్తనా నియమావళిని సజ్జల ఉల్లంఘించారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు ముందు సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన తీవ్రమైన నేరంగా పరిగణించాలని కోరారు.సజ్జల వ్యాఖ్యలను చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వోద్యోగులను బెదిరించినట్లేనని అన్నారు. సజ్జల ప్రకటన రెచ్చగొట్టే విధంగా ఉందని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు భంగం కలిగించే ఉద్దేశ్యంతో అతను మోడల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని అన్నారు. వివిధ వర్గాల మధ్య, సమూహాల మధ్య చీలిక, ద్వేషం సృష్టించే ఉద్దేశ్యంతో సజ్జల ఉన్నారన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఆయనపై క్రిమినల్ కేసు నమోదుచేయాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాగా సజ్జలపై వ్యాఖ్యలపై తాడేపల్లి పోలీస్ స్టేషన్లో న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు.

## కుందుర్పి మండలకేంద్రంలో కార్డాన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు

**కళ్యాణదుర్గం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మేరకు కుందుర్పి మండలం ఎస్ఐ వెంకటస్వామి తన సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో కార్డాన్ సర్చ్ నిర్వహించారు. ఇదివరకే వివిధ కేసుల్లో ముద్దాయిలుగా ఉండి, 2024 ఎన్నిక సమయంలో ఎన్నిక నియమాలను ఎన్నికల నియమావళిని ఉల్లగించి, ప్రజలను భయాందోళనకు గురి చేసే అసాంఘిక కార్యపాలలో పాల్గొన్నందుకు 12 మందిపై రౌడీ షీట్ ఓపెన్ చేశామని ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు.

# పర్యావరణ-పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - ఎస్.భరణి, డి.ఎఫ్.ఓ



**కాకినాడ,మే 30 (వార్తాప్రభ) :** పర్యావరణ-పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని జిల్లా అటవీ సంరక్షణ అధికారిణి ఎస్ భరణి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని జూన్ 2వ తేదీన జిల్లా స్థాయి పర్య వరణ పోటీలను ఎ.ఎఫ్.సి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, శ్రీనగర్, కాకినాడ నందు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ,విజయవాడ, అటవీశాఖ, వి.బి.వి.ఆర్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు జిల్లా అటవీ సంరక్షణ అధికారిణి వారి కార్యాల యంలో గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ పోటిలలో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2వ తరగతి నుండి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు పర్యావరణ- పరిరక్షణ అనే విషయం పైన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, ఏకపాత్రాభినయం మరియు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇతర వివరాలకు కేసరి శ్రీనివాసరావు 99127 03697, 6281158344 సంప్రదించవచ్చు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, సబ్ డివిజనల్ ఫారెస్టు టి.అనూష,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎమ్.నాగార్జున, వైల్డ్ లైఫ్ బాయలజిస్టు డి.మహేష్ బాబు, జిల్లా సమన్వయకర్త కె.వి.కె మహేశ్వరరావు, క్లస్టర్ సమన్వయకర్తలు వి.ఎస్.వి రమణ మూర్తి, పిల్లి గోవింద రాజులు పాల్గొన్నారు.

# పక్షుల దాహార్తిని తీర్చిన 'యూత్ ఫర్ సేవ'





**విశాఖపట్నం,మే 30 (వార్తాప్రభ) :** ఎండలు మండిపోతున్నాయి...భూమ్మీద ఉన్న జీవకోటి విలవిలలాడుతోంది. పిల్లలు, వృద్ధుల బాధలు వర్ణణాతీతం. చెరువులు, గుంటలు, బావులు ఎండిపోవడంతో పక్షులు, జంతువుల సంగతి చెప్పనక్కర్లేదు. గొంతు తడుపుకొనేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యూత్ ఫర్ సేవ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీవిద్యార్థులు తమ వంతు సేవకు నడుంకట్టారు. నగరంలోని శివాజీ పార్కులోని చెట్లకు మట్టిపాత్రలను తాళ్ళసాయంతో కట్టారు. అందులో మంచినీరు పోశారు. మొత్తం 17 మంది 25 పాత్రలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల సేవను పార్కు మేనేజ్మెంట్‌తోపాటు స్థానికులు అభినందించారు.

# చెత్త నుండి సంపద సృష్టించండి-డిపివో

- కంపోస్టు ఎరువు తయారు చేసి రైతులకు విక్రయించండి
- వెల్వడం లో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు ను డిఎల్ పివో తో కలిసి సందర్శించిన డిపివో ఎన్ వి ఎస్ ప్రసాద్ యాదవ్



**మైలవరం,మే 30 (వార్తాప్రభ) :** గ్రామాలలో ప్రతి ఇంటి నుంచి సేకరించిన తడి పొడి చెత్తను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు కి తరలించి సంపద సృష్టించాలని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి నాగనబోయిన వెంకట శివ ప్రసాద్ యాదవ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యూ పిసి) షెడ్డు ను డిఎల్ పివో శ్రీనివాసరావుతో డిపివో కలిసి గురువారం ఎన్ వి ఎస్ ప్రసాద్ యాదవ్ సందర్శించారు. అనంతరం ఆయన గ్రామ పంచాయతీ కార్యాల యంలో సమావేశమై పంచాయతీ కార్యదర్శి,గ్రామ సచివాలయం సిబ్బంది కి పలు సూచనలు చేశారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎస్ డబ్ల్యూ పిసి ని వినియోగంలోకి తీసుకువచ్చి సంపదను సృష్టించాలని అన్నారు.డోర్ టు డోర్ వెళ్లి క్లాప్ మిత్రాలు తో తడి చెత్తా,పొడి చెత్త సేకరించి నాడెప్ పిట్స్ లలో నింపి తదుపరి కుళ్ళిన ఎరువును వానపాముల ద్వారా కంపోస్టు ఎరువు తయారు చేసి చుట్టు ప్రక్కల రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీకి కొంత ఆదాయాన్ని సమకూర్చవచ్చన్నా రు.గ్రామంలో పారిశుధ్య సమస్య పై దృష్టి సారించాలని కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో మానవ వనరుల కేంద్రం జిల్లా కో ఆర్డి నేటర్ కె. అరుణ, మైలవరం మండల విస్తరణ అధికారి పి.పద్మావతి, మైలవరం గ్రామపంచాయతీ ఈవో యం.డి.రఫీ, వెల్వడం గ్రామపంచాయతీ కార్యదర్శి కె.సురేష్ బాబు,గ్రామ సచివాలయ సిబ్బంది ,క్లాప్ మిత్రాలు,వెల్వడం గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వీరవల్లి పోలీసు స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ అమలు..

- నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం తీవ్రమైన చర్యలు..



**హనుమాన్ జంక్షన్,మే 30 (వార్తాప్రభ) :** జూన్ నెల 4 వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని అలాగే కుల, మత, వర్గ, ప్రాంతల పేరుతో వైషమ్యాలు.. రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వీరవల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మేడిబోయిన చిరంజీవి హెచ్చరించారు. గురువారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఘర్షణలకు దూరంగా వుండాలని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అన్ని గ్రామాల్లో సి ఆర్ పి సి 144 సెక్షన్ అమలులో ఉన్నందున కౌంటింగ్ ప్రక్రియ జరిగే రోజు కౌంటింగ్ జరిగిన తరువాత కూడా ప్రజలంతా సహకరించి సమన్వయం పాటించి శాంతి యు తంగా ఉండాలని ఎస్ ఐ చిరంజీవి విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఒక్కసారి కేసు నమోదు అయితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెలగాలని పేర్కొన్నారు. సమాచార మాధ్యమంగా ఉండాల్సిన సోషల్ మీడియాని విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉపయోగించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎస్ ఐ చిరంజీవి అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ వ్యాక్సిన్ కార్యక్రమం



**కృత్తివెన్ను,మే 30 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలోని సీతనపల్లి పి హెచ్ సి వైద్య బృందం గురువారం నాడు పి హెచ్ సి పరిధిలో గల టీబీ వ్యాధిగ్రస్తులకు వ్యాక్సిన్లు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు సీతనపల్లి వైద్యధికారి సాయి సందీప్ ఆధ్వర్యంలో రోగులకు టీకాలు వేయడం జరిగింది. డాక్టర్ సాయి సందీప్ మాట్లాడుతూ టిబి వ్యాక్సిన్ ను ఎవరెవరికి ఇవ్వాలో, ఎవరెవరికి ఇవ్వకూడదో సవివరంగా వివరించడం జరిగింది. ప్రస్తుతం టీబీ వ్యాధితో బాధపడుతూ టీబీ మందులు వాడే వారికి, పాలిచ్చే తల్లులకు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ లేదా లివర్ ట్రాన్స్ ప్లాంట్ జరిగి మందులు వాడుతున్న వ్యాదిగ్రస్తులకు, వ్యాక్సిన్ వేసినప్పుడు రియాక్షన్ వచ్చిన వాళ్లకు,దగ్గు,జలుబు, జ్వరం చే బాధపడుతున్న వ్యక్తులకు టిబి వ్యాక్సిన్ వెయ్యకూడదని తెలిపారు.గడచిన ఐదు సంవత్సరాల్లో టీబీ వ్యాధి వచ్చి తగ్గిపోయిన వాళ్లకు,18 సంవత్సరాలు నిండిన వాళ్లకు,పొగ త్రాగేవారికి, షుగర్ వ్యాధి ఉన్నవాళ్ళకు, బి ఎం ఐ 18 కన్నా తక్కువ ఉండే వాళ్లకు, టీబీ వ్యాధి లక్షణాలకు చాలా దగ్గరగా ఉన్న వ్యక్తులకు టీబీ వ్యాక్సిన్ ను వేయవచ్చు అని డాక్టర్ సాయి సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి సందీప్ తో పాటు పీహెచ్సీ సూపర్వైజర్లు ఈ మేరమ్మ, ఇనయతుల్లా,ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కళలతో చిన్నారులకు మానసిక ఉల్లాసం

- విశ్రాంతి గ్రంథాలయ ఉద్యోగి అవిర్నేని



**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ, తృతీయశ్రేణి శాఖా గ్రంథాలయం, రాజేంద్ర నగర్ నందు వేసవి విజ్ఞాన శిబిరం సందర్భాన్ని పురస్కరించుకుని విశ్రాంత గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ అవిర్నేని వెంకటేశ్వరరావు మరియు సాహితి స్రవంతి నిర్వాహకుడు కె. సురేంద్ర లు సరస్వతీ దేవి చిత్రపటానికి మరియు ఘంటశాల వెంకటేశ్వ రరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివా ళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులచే సరస్వతి దేవి శ్లోకం, శతక పద్యా లు పాడించడం జరిగింది. అలాగే చాణక్య ఏకపాత్రభినయం ప్రదర్శించి మంత్ర ముగ్ధులను చేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి. శాంతి పాటు గ్రంథాలయ సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు మండలం, కవులూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి యమ్.రామ్ కుమార్ -జి.కొండూరు,మే 30 (వార్తాప్రభ) :

# కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** దేశ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు దేశ ప్రధాన భూభాగంలోకి ప్రవేశించినట్లు తెలిపింది. ఇవి గురువారం ఉదయం కేరళను తాకాయని ఐఎండీ అధికారికంగా వెల్లడించింది. లక్షద్వీప్, కేరళలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే మూడు లేదా నాలుగు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్లోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. గత కొన్ని రోజులుగా పలు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ.. ఈ కబురు ప్రజలకు ఊరట కల్పించినట్లయ్యింది. కాగా నైరుతి రుతుపవనాలు కేరళ సహా ఈశాన్య రాష్ట్రాల్లోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ రుతుపవనాల ప్రభావంతో నాలుగైదు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు కేరళలో వర్షాలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

# 'అతిసార మృతుల' పట్ల 'వారి వైఖరి' దురదృష్టకరం



**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** విజయవాడ మొగల్‌రాజుపురంలో అతిసార వలన మ-రణించిన కుటుంబాల పట్ల ప్రభుత్వం, మున్సిపల్ కార్పోరేషన్‌ల వైఖరి దురదృష్టకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురు-పాటి బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. ఇప్పటికీ నగరపాలక సంస్థ మేయర్, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే అతిసార సమస్యపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ%ౌ% ” మొగల్‌రాజుపురంలో గత వారం రోజుల్లో అతిసారతో 100కి పైగా అస్వస్థతకు గురయ్యారు, 4గురు మరణించారు. ఇప్పటికీ ఆసుపత్రుల వద్ద, ఇళ్ళలో చికిత్స పొందుతూ ప్రజలు భయం గుప్పిట్లో బ్రతుకుతున్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో పాలకపక్షం ఉందా? ప్రజాప్రతినిధులు ఉన్నారా? ఉంటే ఎందుకు స్పందించరు? తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. స్థానికులు కలుషిత మంచినీరు వలన వాంతులు, విరేచనాలు, అనారోగ్య సమస్యలు ప్రతి ఇంట్లో ఉన్నాయని, వారం రోజులుగా ఈ సమస్యలతో భాదపడుతున్నామని చెబుతున్నారు. డయేరియాతో మరణించిన వారి కుటుంబ సభ్యులు అతిసారా సోకి వాంతులు, విరేచనాలు కారణంగానే మరణించారని, ఆసుపత్రులలో వైద్యం చేయించిన లాభంలేకుండా పోయిందని వారి గోడు వెళ్ళబోస్తున్నారు. డిఎంహెచ్ఓ మీడియా ముఖంగా 40మంది డయేరియా రోగులను గుర్తించామని చెబుతున్నా దానికి గల కారణాలను ఇప్పటికీ వెల్లడించలేదు. నలుగురు డయేరియాతో మ-రణించినా, వారి కుటుంబ సభ్యులు, వైద్యులు, స్థానికులు డయేరియా వలన చనిపోయారని చెప్పినా మృతుల కుటుంబాల పట్ల మానవత్వం లేకుండా అధికారుల వితండవాదం చేస్తున్నారని” ఆగ్రహం వ్యక్తం చేశారు. ”మరణించిన నలుగురు కుటుంబాలతో పాటు డయేరియా భారిన పడి చికిత్స పొందుతున్న వారందరూ పేద, బలహీన వర్గాల ప్రజలు. అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నారు.

# మాతా శిశు ఆరోగ్య పరిరక్షణలో బహుముఖ విధానం

- వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు



**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** శిశు ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యంగా ప్రసూతి, శిశు మరణాల రేటును తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బహు ముఖ విధానాన్ని అనుసరిస్తోందని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు అన్నారు. గురువారం విజయవాడలోని ఓ హెూటల్లో జరిగిన ఎంపిసిడిఎస్ఆర్ సమీక్షా సమావేశం, కన్సల్టేషన్ వర్క్‌షాప్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి డిఎంహెచ్వోలు, డిసిహెచ్ఎస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసూతి, శిశు సేవలపై వివరణాత్మక ప్రసంగం చేశారు. రాష్ట్రంలో ప్రసూతి మరణాలు, ఐదేళ్లలోపు శిశు మరణాల రేటును 2030 నాటికి గణనీయంగా తగ్గించాలన్న లక్ష్యంతో బహుము ఖ విధానాన్ని రూపొందించామన్నారు. తాజా అంచనాల ప్రకారం ఐదేళ్ళలోపు శిశు మరణాల రేటు 2019లో నమోదైన వెయ్యికి 31 నుండి 2020లో వెయ్యికి 27కు తగ్గిందన్నారు. ఎర్లీ నియోనాటల్ మోర్టాలిటీ మరియు నియోనాటల్ మోర్టాలిటీ భారాన్ని ఏపీ గుర్తించిందన్నారు. ఈ సవాలును పరిష్కరించడానికి ప్రసూతి సంరక్షణ, ఇంట్రానాటల్ కేర్ మరియు తక్షణ ప్రసవానంతర సంరక్షణను బలో పేతం చేయడం, నవజాత శిశువు ఆరోగ్య సౌకర్యాలను మెరుగుప రచడం ద్వారా బహుముఖ విధానాన్ని ఏపీ అనుసరిస్తోందన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, ఎస్ ఎన్ సియుల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం, అధిక భారంతో వున్న ఎస్ ఎన్ సియులలో మందులు, కన్జుమబుల్స్ కు బడ్జెట్ కేటాయింపులను పెంచడం, నాణ్యమైన సంరక్షణను అందించడం, తద్వారా నవజాత శిశు మరణాల్ని తగ్గించి, ఫలితాలను మెరుగుపరచడం ద్వారా నియోనాటల్ కేర్ సేవలను మరింత బలోపేతం చేశామన్నారు. తద్వారా ఎస్ ఎన్సియు మరణాల రేటులో గణనీయమైన తగ్గుదల నమోదయిందన్నారు. అధిక మరణాలు నమోదవుతూ మాతా శిశు ఆరోగ్యానికి ప్రభావితం చేసే ప్రాంతాల్ని గుర్తించామన్నారు. సౌకర్యాల-స్థాయి, సమాజ-స్థాయి సంరక్షణ రెండింటినీ బలోపేతం చేయడం ద్వారా అనారోగ్యం, మర ణాలను తగ్గించడానికి దిద్దుబాటు చర్యల్ని చేపట్టామన్నారు. గిరిజన ప్రాంతాల్లో , అధిక నవజాత శిశు మరణాలు నమోదయ్యే ప్రాంతాల్లో 23 ఐదు పడకల, అలాగే 5 పది పడకల ఎస్ ఎన్ సియులను ఏపీలో ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎస్ఎన్ సియుల ద్వారా సేవల్ని మరింత విస్తరింపచేసి నవజాత శిశువుల మరణాల్ని తగ్గించడానికి, అలాగే జబ్బుపడిన నవజాత శిశువులకు నాణ్యమైన సంరక్షణ అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. న్యూబార్న్ స్టెబిలైజేషన్ యూనిట్‌లను (ఎన్ బిఎస్యులు) బలోపేతం చేసి, జబ్బుపడిన, తక్కువ బరువుతో పుట్టిన నవజాత శిశువులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించటానికి, ఎస్ ఎన్ సియులు, ఎన్బిసిసిలకు బలమైన రిఫరల్ లింక్‌లను ఏర్పాటు చేయడం కోసం పునర్వ్యవస్థీకరణ దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. నవజాత శిశువుల అనారోగ్యం, మరణాలను తగ్గించడానికి, పుట్టినప్పుడు అవసరమైన నవజాత సంరక్షణను అందించడానికి డెలివరీ పాయింట్ల వద్ద మొత్తం 1364 నవజాత శిశువు సంరక్షణ కార్నర్‌లు (ఎన్ బిసిసిలు) ఏర్పాటు చేశామని, 2024-25లో 37 కొత్త ఎన్బిసిసిలు మంజూరు చేశామని వివరించారు. బోధనాసుపత్రుల్లో మార్చి 2024లో 12 ఎస్ ఎన్ సియులు, 5 నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (ఎన్ఐసియులు) ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రం మొత్తం మీద నవజాత శిశు సంరక్షణను అందించడానికి 1055 పడకలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, అధిక భారంతో వున్న ఎస్ ఎన్సియులలో నవజాత శిశువుల అనారోగ్యం మరియు మరణాలను మరింత తగ్గించడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్ ఎంఎన్సిఎహెచ్ విధానాన్ని అనుసరిస్తూ భారతదేశ నవజాత కార్యాచరణ ప్రణాళిక (ఐఎన్ఎపి) అమలులో కీలక సవాళ్లను గుర్తించడానికి 2024-25లో విశ్లేషణతో కూడిన ప్రణాళికను రూపొందించామన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిఎంఇ ఎకడమిక్ డీన్ డాక్టర్ జి.రఘునందన్, యునిసెఫ్ స్పెషలిస్ట్ (హైదరాబాద్ ఫీల్డాఫీస్ ) డాక్టర్ శ్రీధర్, అన్ని జిల్లాల డిఎంహెచ్ ఓలు, డిసిహెచ్ ఎస్ లు, రాష్ట్ర నోడలాఫీసర్లు, యునిసెఫ్, ఎయిమ్స్ మంగళగిరి, ఫెర్నాండెజ్ ఫౌండేషన్, నూరా హెల్త్ కు చెందిన నిపుణులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధిని నియంత్రించేందుకు కొత్త చికిత్స.. రోగికి నయం చేసిన సైంటిస్ట్‌లు

















షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి శాస్త్రవేత్తలు గుడ్‌న్యూస్ చెప్పారు. నయం కాని దీర్ఘ కాలిక వ్యాధుల్లో ఒకటైన ఈ మధుమేహం వ్యాధిని తగ్గించుకునేందుకు సరికొత్త చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ చికిత్సను అందించి ఓ డయాబెటిస్ రోగికి పూర్తిగా రోగాన్ని నయం చేశారు. అతడి శరీరంలో మళ్లీ షుగర్ లెవల్స్ పెరగడం లేదని నిర్ధారించారు. ఇంతకీ ఆ చికిత్స ఎలా చేస్తారు. దాన్ని ఎవరు కనిపెట్టారు. ఈ చికిత్సలో డయాబెటిస్ ఎలా కంట్రోల్ అవుతుందో తెలుసుకుందాం. షుగర్ వ్యాధితో బాధపడేవారు చాలా మంది ఉంటారు. అయితే ఈ మధుమేహ వ్యాధి ఒక్కసారి వచ్చిందంటే చాలు.. నయం కావడం దాదాపు అసాధ్యం. ఇక ఈ డయాబెటిస్ సోకిన వారికి.. అనేక రకాల ఆరోగ్య సమ-స్యలు వస్తూ ఉంటాయి. ఇక శరీరంలోని పలు అవయ-వాలపై ప్రభావం చూపిస్తూ ఉంటుంది. చివరికి గుండె, కిడ్నీతోపాటు కంటి సమస్యలు ఏర్పడుతాయి. ఇక శరీరంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకునేందుకు బాధితులు నిత్యం ట్యాబ్లెట్లు వేసుకుంటూ ఉంటారు. ఇక షుగర్ లెవల్స్ బాగా పెరిగిపోయిన వారు ఏకంగా ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకుంటూ ఉంటారు. అయితే శాస్త్రవేత్తలు ప్రస్తుతం షుగర్ వ్యాధికి కొత్త చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చారు.

**చైనా శాస్త్రవేత్తలు..** డయాబెటిస్‌ను పూర్తిగా తగ్గించేందుకు అనేక పరిశోధనలు నిర్వహించి సెల్ థెరపీని తీసుకువచ్చారు. ఇది టాబ్లెట్లు, ఇన్సులిన్ ఇంజెక్షన్ల బాధను షుగర్ పేషంట్లకు తగ్గించనుంది. అంతేకాకుండా ఈ సెల్ థెరపీతో మధ-మేహాన్ని పూర్తిగా నయం చేస్తున్నారు. ఈ సెల్ థెరపీ ఉపయోగించి షుగర్ రోగులలోని పెరిపెరల్ బ్లడ్ మోనో న్యూక్లియర్ సెల్స్‌ను సీడ్ సెల్స్‌గా మారుస్తారు. అంతేకాకుండా ప్యాంక్రియాట్ ఐలెట్ సెల్స్‌ను రీ క్రియేట్ చేశారు. ఈ ప్రక్రియ ద్వారా వారి శరీరంలో ఉండే షుగర్ వ్యాధిని పూర్తిగా కంట్రోల్ చేశారు. చైనాలోని షాంఘై చాంగ్‌జెంగ్ హాస్పిటల్, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ మాలిక్యులార్ సెల్ సైన్సెస్, రెంజి హాస్పిటల్‌కు సంబంధించిన శాస్త్రవేత్తలు, డాక్టర్ల బృందం ఈ సెల్ థెరపీని అభివృద్ధి చేసింది. ఏప్రిల్ 30 వ తేదీన ది జర్నల్ సెల్ డిస్కవరీ అనే జర్నల్‌లో ఈ ప్రయోగ ఫలితాలను ప్రచురించారు. ఈ సెల్ థెరపీ విధానం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని డాక్టర్లు స్పష్టం చేశారు. ఈ సెల్ థెరపీ విధానానికి సంబంధించి తొలి దశ ప్రయోగం సక్సెస్ అయిందని సంబంధిత శాస్త్రవేత్తలు వెల్లడించారు. దీనిపై మరిన్ని పరిశోధనలు కొనసాగుతున్నాయని వివరించారు. అవి కూడా విజయవంతం అయితే.. అందరు షుగర్ పేషంట్లకు ఈ సెల్ థెరపీ విధానం అమల్లోకి రానుంది. అయితే చైనా శాస్త్రవేత్తలు గత 25 ఏళ్లుగా ఈ సెల్ థెరపీపై పరిశోధనలు కొనసాగిస్తున్నారు. డయాబెటిస్ వ్యాధితో బాధపడుతున్న ఓ 59 ఏళ్ల వ్యక్తిపై ఈ సెల్ థెరపీ విధానాన్ని అమలు చేశాయి.. అయితే ఆ వ్యక్తికి షుగర్ వ్యాధి కారణంగా 2017 లో కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ కూడా జరిగింది. ఆ తర్వాత కొద్ది రోజుల నుంచి ఈ పరిశోధన చేశారు. సెల్ థెరపీ ద్వారా అతడికి కొన్నేళ్లుగా చికిత్స కొనసాగించారు. అయితే ఈ సెల్ థెరపీ ప్రారంభించిన తర్వాత సుమారు 10 నుంచి 11 వారాల తర్వాత.. ఆ రోగికి ఇన్సులిన్ ఇవ్వాల్సిన అవసరం కనిపించలేదని శాస్త్రవేత్తలు తెలిపారు. షుగర్ కంట్రోల్ కోసం టాబ్లెట్లు కూడా వేసుకోలేదని స్పష్టం చేశారు. సెల్ థెరపీ మొదలు పెట్టిన తర్వాత డయాబెటిక్ రోగిలో ప్యాంక్రియాటిక్ ఐలెట్ పని తీరు మెరుగుపడినట్లు పరిశోధకులు గుర్తించారు. తర్వాత పూర్తిగా అతను మధుమేహం నుంచి కోలుకున్నాడని తెలిపారు. ప్రస్తుతం ఆ వ్యక్తి 33 నెలలుగా ఆ వ్యక్తికి ఎలాంటి ఇన్సులిన్ లేకుండానే షుగర్ కంట్రోల్‌లో ఉందని పేర్కొన్నారు. ఆ వ్యక్తికి 2021 జూలైలో సెల్ ట్రాన్స్‌ప్లాంట్ చేసినట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ వెల్లడించింది.

# సర్వే నెంబర్ 120 లో అనుమతులు లేని
# అక్రమ నిర్మాణాల కూల్చివేత



కూల్చి వేసిన నిర్మాణం

- 59 జీవో ప్రక్రియలో ఉండగా ఇంటి నిర్మాణం
- నిర్మాణంతో సంబంధంలేని మహిళల జోక్యం
- ప్రహరి గోడ, మరొక నిర్మాణం పూర్తిగా కూల్చివేయకుండా వెను దిరిగిన అధికారులు



నిర్మాణం కూల్చోద్దని అధికారులను అడ్డుకున్న మహిళలు

**దుండిగల్,మే 30 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల్ పరిధిలోని సర్వేనెంబర్ 120 గండి మైసమ్మ లో గురువారం ఓ నిర్మాణం దగ్గర కూల్చివేతేలు జరిగాయి. సర్వేనెంబర్ 120 దొమ్మర పోచంపల్లి విలేజ్ దుండిగల్ గండి మైసమ్మ లోని లో దాదాపు1015 గజాల ఖాళీ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా చుట్టూ ప్రహరీ గోడ అందులో రెండు రూములు నిర్మించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిసి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం కూల్చివేతలు నిర్వహించారు. అయితే సదరు నిర్మాణదారుడు పసుపులేటి వెంకటేష్ మాత్రం జీవో 59 ప్రకారమే ఇల్లు నిర్మిస్తున్నామని, తాము అక్కడ లేనిదే ఇల్లు ఎలా కూల్చివేస్తారని ఫోన్లో చెప్పి, కొంతమంది మహిళలను అక్కడకు రప్పించి కూల్చివేతలు జరపకుండా అడ్డుకున్నారు. ఆ మహిళలు ఆ నిర్మాణాలతో తమకేమీ సంబంధం లేకున్నా కొత్తగా నిర్మించిన ఇంటిలోకి ప్రవేశించి పూర్తిగా కూల్చివేతలు జరగకుండా అడ్డుకొని అధికారులు కూల్చివేతల్లో సగం నుండి వెను తిరిగే వరకు అక్కడినుండి కదలలేదు. కూల్చివేతల్లో భాగంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ ని వివరణ కోరగా సదరు నిర్మాణదారుడు 59 జీవో కింద అక్షరాల 11,37,360 లక్షల డిడి కట్టారని అది ఇంకా ప్రక్రియ లో ఉందని, ప్రక్రియలో లో ఉన్నప్పుడు ఇల్లు ఎలా నిర్మిస్తారని, అందుకే కూల్చివేశామని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని ఆర్.ఐ ప్రదీప్ తెలిపారు.



ప్రహరి గోడ కూల్చకుండా మధ్యలోనే వదిలేసిన అధికారులు



నిర్మాణంతో సంబంధం లేకుండా అధికారులతో వాగ్వివాదానికి దిగిన మహిళలు



59 జీవో కింద కట్టిన డిడి

# 'నటసింహం' నందమూరి బాలకృష్ణపై నెటిజన్ల ఆగ్రహం

- 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటి అంజలిని పక్కకు నెట్టడంపై ధ్వజం
- ఇది మహిళలను అవమానించడమేనని మండిపాటు
- ఈ తరహా చర్యలు ఎంతమాత్రం ఆమోదనీయయోగ్యం కాదని వ్యాఖ్య




వార్తాప్రభ సినిమా..

టాలీవుడ్ అగ్రనటుల్లో ఒకరైన నందమూరి బాలకృష్ణపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఆయన వ్యవహరించిన తీరును తప్పుబడుతున్నారు.

**అసలు ఏం జరిగిందంటే..** హీరో విష్వక్సేన్ తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో హీరోయిన్లుగా నేహాశెట్టి, అంజలి నటించారు. మంగళవారం హైదరాబాద్ లో జరిగిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు 'నటసింహం' బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం చివర్లో ఫొటోలకు పోజులిచ్చేందుకు బాలయ్యతోపాటు చిత్ర నటీనటులు, ఇతరులు సభా వేదికపైకి చేరుకున్నారు. ఈ క్రమంలో బాలకృష్ణ తన పక్కన నిలుచున్న హీరోయిన్లు నేహాశెట్టితోపాటు అంజలిని కాస్త జరగాలన్నట్లుగా చేయి చూపించారు. అయితే అంజలి ఆయన సూచించినట్లుగా పక్కకు జరగకపోవడంతో చేత్తో ఒక్కసారిగా ఆమెను పక్కకు నెట్టారు. దీంతో అంజలి కాస్త తడబడినా బాలయ్య చర్యను స్పోర్టివ్ గా తీసుకుంది. నవ్వుతూనే ఫొటోలకు పోజులిచ్చింది. ఆమె పక్కన నిలబడిన నేహాశెట్టి మాత్రం కాస్త అవాక్కయినట్లుగా కనిపించింది. ఆ సమయంలో బాలకృష్ణ ఆమెతో ఏం మాట్లాడారో తెలియనప్పటికీ అంజలి మాత్రం నవ్వుతూనే ప్రతిస్పందించింది. ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారడంతో నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా బాలయ్య తీరును కడిగిపారేస్తున్నారు. బాలకృష్ణ ప్రవర్తన మహిళలను అగౌరవపరిచేదిగా ఉందని విమర్శిస్తున్నారు.

**నెటిజన్ల స్పందన ఇదీ..** 'బాలకృష్ణ ప్రవర్తన దారుణం. ఆ పరిస్థితుల్లో ఓ జూనియర్ నటి నవ్వుతూ ప్రతిస్పందించడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ ఇంత దాడి జరిగినా దాన్ని సమ్మతిస్తున్నట్లుగా అరుపులు, కేకలతో ప్రేక్షకులు స్పందించడం అత్యంత భయానకం' అని ఓ యూజర్ కామెంట్ చేశాడు. మరొకరు స్పందిస్తూ 'ప్రతిభగల నటితో ఇలా ప్రవర్తించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని పోస్ట్ చేశాడు. 'ఇది ఎంతో అవమానకరం. ఆయనకు ఎంత పొగరు' అంటూ మరో యూజర్ విమర్శించాడు. మరో నెటిజన్ స్పందిస్తూ 'అతిగా ఊహించుకుంటూ ఓవర్ యాక్షన్ చేసే నటుడు. ఆయన ఏ సినిమాలోనూ బాగోడు' అని మరో యూజర్ మండిపడ్డాడు. '50కిపైగా సినిమాల్లో ఆమె నటించింది. అందులో దాదాపు సగం సినిమాల్లో హీరోయిన్ గా చేసింది. సినీ పరిశ్రమలో ఇలాంటి పరిస్థితి నెలకొనడం బాధాకరం. దీన్ని ఎవరూ మార్చలేకపోవడం మరింతగా బాధిస్తోంది. ఈ వ్యవహారాన్ని తిమ్మిని బమ్మిని చేసేందుకు 'పీఆర్' రంగంలోకి దిగినా ఆశ్చర్యపోను' అంటూ మరొకరు వ్యాఖ్యానించారు. కాగా, 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' శుక్రవారం విడుదల కానుంది.

# కల్కి సినిమాకు అంత బడ్జెట్ ఎందుకైందో బయటపెట్టిన ప్రభాస్

- వచ్చే నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న 'కల్కి 2898 ఏడీ'
- సినిమాను అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం రూపొందించామన్న ప్రభాస్
- సినిమాలోని పేర్లు కూడా అలానే ఉంటాయన్న దర్శకుడు నాగ్ అశ్విన్
- సినిమా చూశాక వేరే లోకం లోకి వెళ్లి వచ్చామన్న భావన కలుగుతుందన్న దర్శకుడు




ప్రభాస్-నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వస్తున్న 'కల్కి 2898 ఏడీ' సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేశారు. సినిమా బడ్జెట్ ఎక్కువ కావడానికి గల కారణాన్ని ప్రభాస్ తాజాగా బయటపెట్టాడు. ఈ సినిమాను అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం రూపొందించామని, అందుకనే బడ్జెట్ ఎక్కువైందని తెలిపాడు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇంగ్లిష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రభాస్ ఈ విషయాన్ని వెల్లడించాడు. కల్కి మూవీ గ్లోబల్ రేంజ్‌లో ఉంటుందని తెలిపాడు. దేశంలోనే గొప్ప నటీనటులను తీసుకున్నట్టు చెప్పాడు. తనను అందరూ పాన్ ఇండియా స్టార్ అని పిలుస్తున్నారని, అయితే ఆ పిలుపు తనపై ఎలాంటి ప్రభావం చూపబోదని పేర్కొన్నారు. అయితే, తనను అలా పిలవడాన్ని మాత్రం అభిమానులు ఇష్టపడతారని వివరించారు. అలా పిలవడం వాళ్లకు సంతోషాన్ని ఇస్తుందని పేర్కొన్నాడు.

**సినిమాతో మరో లోకంలోకి..** దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. కల్కి సినిమా చూసిన తర్వాత మరో ప్రపంచంలోకి వెళ్లి వచ్చామన్న భావన ప్రేక్షకుల్లో కలుగుతుందని పేర్కొన్నాడు. అవతార్ సినిమా చూసిన తర్వాత తాను అలాగే ఫీల్ అయినట్టు చెప్పారు. సినిమాలోని పాత్రల పేర్లు కూడా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకునే పెట్టినట్టు వివరించారు. తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళంతోపాటు ఇంగ్లిష్ సహా మరికొన్ని విదేశీ భాషల్లోనూ సినిమాను విడుదల చేయబోతున్నట్టు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర చిహ్నం ఆవిష్కరణ వాయిదా..



**తెలంగాణ,మే 30 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర చిహ్నం ఆవిష్కరణ విషయంలో కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. చివరి నిమిషంలో లోగో ఆవిష్కరణను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. తెలంగాణ తల్లి, కొత్త చిహ్నం ఆవిష్కరణపై సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. దీంతో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన కేవలం తెలంగాణ గీతం మాత్రమే ఆవిష్కరిస్తున్నట్లు తెలిపింది. కాగా, చిహ్నం, రాష్ట్ర గీతం విషయంలో గతకొన్ని రోజులుగా ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతున్నారు. ప్రజల పోరాటం, త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం రూపుదిద్దుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్ర చిహ్నం మార్పును ఖండిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహ రిస్తోందని, ఉద్దేశపూర్వకంగానే రాజముద్ర మార్పు చేస్తోందని విమర్శించారు. తెలంగాణ చారిత్రక చిహ్నాలను తొలగిస్తోందని, లోగోలో చార్మినార్‌ను తొలగించడమంటే హైదరాబాద్‌ను అవమానించడమేనని కేటీఆర్ అన్నారు. కాకతీయుల కళా తోరణాన్ని ఎలా తొలగిస్తారని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా రూపొందించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. అందుకే రాష్ట్ర చిహ్నం ఆవిష్కరణ వాయిదా వేశారు.

# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- త్వరలో మహిళా శక్తి పాలసీ..నాణ్యతే కొలమానం
- ప్రాజెక్ట్ ద్వారా మెరుగైన శిక్షణ అందిస్తాం
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా





**హైదరాబాద్,మే 30 (వార్తాప్రభ) :** మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదిశగా మహిళా సంఘాలకు మెరుగైన శిక్షణలు కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలం లో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాల లో ఒక్కొక్క మహిళా రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల లో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళ పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కట్టింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడీమేడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి మహిళలు కుడుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసినందుకు మహిళను, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు గాను 62 ప్రాంతాల్లో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామని అలాగే మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయం లోపు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు ఆదాయ వనరులు పెంపొందే దిశగా మెరుగైన శిక్షణ కల్పిస్తామని అలాగే ఎక్కడకూడా రాజీ పడకుండా నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పాఠశాలల పున ప్రారంభం నుండి నూతన దుస్తులు ధరించి వచ్చే విధంగా అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, సి.ఈ. ఓ అప్పారావు, డి.ఈ. ఓ అశోక్, సురేష్ కుమార్, ఎంపీడీఓ, ఎంపీఓ సంజీవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రూట్ హాకర్స్ కు.. జివిఆర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా పీఎంజేజేబీవై పథక నమోదు కార్యక్రమం

**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** పట్టణంలోని ఫ్రూట్ హాకర్స్ మరియు చిన్న కార్ల స్టాండ్ లోని డ్రైవర్లందరికీ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పీఎంజేజేబీవై) పథక పాలసీ ఉచిత నమోదు కార్యక్రమాన్ని జివిఆర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ గోకరకొండ బలరాం మాట్లాడుతూ తన తండ్రి గోకరకొండ వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం జివిఆర్ వెల్ఫేర్ సొసైటీ నెలకొల్పి గత 25 ఏళ్లుగా తన శక్తి మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలియజేశారు. సొసైటీ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా 200 మంది ఫ్రూట్ హాకర్స్ మరియు 50 మంది టాక్సీ డ్రైవర్లకు లక్ష 12వేల 500 వందల రూపాయల తన సొంత ఖర్చుతో పీఎంజేజేబీవై పాలసీని అందిస్తున్నానని ఆయన తెలియజేశారు. గత మూడేళ్లుగా తమ సొసైటీ ఆధ్వర్యంలో ఈ పాలసీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని బలరాం తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంజేజేబీవై పాలసీ అతి సామాన్యుడి నుండి ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. ఈ పాలసీ చేయించుకున్న వారు సాధారణ మరణం చెందిన రెండు లక్షల బీమా పొందవచ్చని ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ కిషోర్ తెలియచేశారు.



సమాజ హితం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న బలరామ్ ను సీనియర్ మాజీ కౌన్సిలర్ నెరుసు చింతయ్య, సీనియర్ టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య లు అభినందించారు. ఈ కార్యక్రమం లో పండ్లవర్తక సంఘ నాయకులు పెద్ది రమణ, పెద్ది కిషోర్, అప్పన్న మరియు పోస్టల్ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సి.ఐ.టి.యు ఆవిర్భావ దినోత్సవం



**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) 54 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక సుందరయ్య భవనంలో సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ సిఐటియు 1970 మే 30వ తేదీన కలకత్తాలో ఆవిర్భవించింది అన్నారు. భారతదేశంలో వర్గ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడటంలో ఒక చారిత్రాత్మకంగా సిఐటియు ఏర్పడిందన్నారు. ఆనాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్మికులు కర్షకులు ఐక్యతగా ఉండి ఉద్యమాలు చేస్తూ వారి ఆశయాలు సాధించుకోవడానికి నిరంతర కృషి చేయాలి అన్నారు. ప్రతి కార్మికుడికి సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి రజిని, వృత్తి సంఘం జిల్లా కన్వీనర్ సిహెచ్ శివ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రేపాని కొండ, బి. అరుణ, వీరమ్మ, ప్రభుదాస్, రాంబాబు, యెషయ్య, నాగేశ్వరరావు, వై వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వీ.కే.ఆర్ & వీ.ఎన్.బి పాలిటెక్నిక్ లో "జాబ్ ఎచీవర్స్ డే"



**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** గురువారం వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి పాలిటెక్నిక్ కళాశాలలో "జాబ్ ఎచీవర్స్ డే" ని ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో డైకీన్, జెస్టాంప్, డెల్ఫీ టీ.వి.యెస్, కియా మోటార్స్, ఆల్ సెక్, కో యాప్స్ కంపెనీలలో ఎంపికై ఉద్యోగం పొందిన 70 మంది రెగ్యులర్ మరియు ఇంజినీరింగ్ కళాశాలలోని సెకండ్ షిఫ్ట్ డిప్లమా విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండ రామయ్య ప్రశంసించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తే నిరుద్యోగ సమస్య వుండదన్నారు. అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ నేడు మన దేశం సాంకేతికంగా ఎంతగానో పురోభవృద్ధి సాధిస్తోందని, దీనికి కారణం ప్రతిభ కలిగిన యువత అన్నారు. ప్రిన్సిపాల్ ఎమ్.నాగు మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడుతున్నారన్నారు. అత్యాధునిక ప్రయోగశాలల్లో తమ విద్యార్థులకు నిపుణులైన అధ్యాపకులచే సాంకేతిక విద్యను బోధించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఏ.ఓ. తుమ్మల వెంకట రమణ, డిప్లమా డీన్ కొల్లిపర దుర్గాప్రసాద్, ఇన్చార్జ్ లోయ రాజా, విభాగాధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188